లక్ష్యం
సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న
కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపథ్యంలో వెనుకుబాటుతనానికి కారణాలు
ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత
'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా
సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
జనరల్ మేజర్, లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్ : 7093410700



ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక



లక్ష్యం విలేఖరులు కావలెను లక్ష్యం TV NEWS
లక్ష్యం దిన పత్రిక 13 వసంతాలు పూర్తిచేసుకొని14 వ వసంతంలో
అడుగిడిన నేపథ్యంలో " తెలుగు రాష్ట్రాల్లో అపార అభిమానం పొంది ఎందరో
పాఠకుల మానస పుత్రికగా వెలుగొందుతున్న లక్ష్యం తెలుగ దిన పత్రికకు"
తెలుగు రాష్ట్రాల్లో జిల్లా వారీగా బ్యూరో ఇంచార్జీలు కావలెను.
లక్ష్యం మాస పత్రికకు & లక్ష్యం టీవి కి జిల్లాలవారీగా బ్యూరో ఇంచార్జీలు కావలెను.
ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక
జనరల్ మేజర్, లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్ : 7093410700



ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి:1 సంచిక:197 సోమవారం 8-9-2025 పేజీలు : 8 వెల: 3/-



LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only


## జగన్ పాలనలో
# ఏపీకి తీరని నష్టం..



**పశ్చిమగోదావరి, సెప్టెంబరు7 (లక్ష్యం న్యూస్):** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ మంత్రి నిమ్మల రామానాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ఏపీ ఆర్థిక పరిస్థితిని చిన్నాభిన్నం చేసి, అప్పుల పాల్జేశాడని ధ్వజమెత్తారు. ఆదివారం నాడు పాలకొల్లు నియోజకవర్గంలో 53 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు మంత్రి నిమ్మల రామానాయుడు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మీడియాతో మాట్లాడారు. జగన్ ఐదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి సహాయ నిధిని రద్దు చేయగా, చంద్రబాబు మానవత్వంతో పునరుద్ధరించారని ఉద్ఘాటించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన నష్టం కన్నా, జగన్ ఐదేళ్ల పాలనలోనే ఎక్కువ నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు మంత్రి నిమ్మల రామానాయుడు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేసిందని నొక్కిచెప్పారు. తమ ప్రభుత్వంలో పెన్షన్ సొమ్ము పెంపు, మహిళలకు ఉచిత ప్రయాణం, తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి రూ. 13 వేలు అందించామని స్పష్టం చేశారు. అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, గుంతలు లేని రోడ్లు, మత్స్యకారులకు రూ. 20 వేలు, తదితర సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు

## ఏపుడేనా వెనుజువెలా పై
# అమెరికా దాడి!




**(న్యూఢిల్లీ నుంచి)**
వెనుజువెలా చమురు నిల్వలపైనే అమెరికా కన్నని విశ్లేషకుల అభిప్రాయంకరేబియన్ సముద్రంలో యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. అమెరికా తన సైనిక బలగాలను ప్రపంచంలోనే అత్యధిక చమురు నిల్వలున్న వెనుజువెలాను లక్ష్యంగా చేసుకుని భారీ ఎత్తున మోహరించింది. అత్యాధునిక యుద్ధ నౌకలు, జలాంతర్గాములు, ఫైటర్ జెట్‌లతో ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టడంతో ఏ క్షణంలోనైనా వెనుజువెలాపై దాడి జరగవచ్చనే ఆందోళనలు అంతర్జాతీయంగా ఉంది తన హయాంలో 7 యుద్ధాలను ఆపానని గొప్పగా చెప్పుకునే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇప్పుడు మరో దేశంపైకి సైన్యాన్ని నడిపిస్తుండటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వెనుజువెలా నుంచి మాదకద్రవ్యాల ముఠాలు అమెరికాలోకి ప్రవేశిస్తున్నాయని, వాటిని అణిచివేసేందుకే ఈ సైనిక చర్య అని ట్రంప్ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. ఈ డ్రగ్స్ మాఫియాతో వెనుజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోకు ప్రత్యక్ష సంబంధాలు న్నాయని తీవ్ర ఆరోపణలు చేసింది. అంతటితో ఆగకుండా, మదురో ఆచూకీ తెలిపిన వారికి 50 మిలియన్ డాలర్ల భారీ నజరానాను కూడా ప్రకటించింది. ఇటీవలే అధ్యక్షుడు ట్రంప్ సోషల్ మీడియా వేదికగా "మదురో ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి" అని నేరుగా హెచ్చరించడం గమనార్హం. మదురో ఎన్నికను తాము గుర్తించడం లేదని వైట్ హౌస్ స్పష్టం చేయడంతో, అమెరికా చర్యల వెనుక అసలు ఉద్దేశం వేరే ఉందన్న అనుమానాలు బలపడుతున్నాయి. అయితే, అమెరికా వాదనలను అంతర్జాతీయ విశ్లేషకులు కొట్టిపారేస్తున్నారు. ఇది కేవలం డ్రగ్స్ మాఫియాపై పోరాటం కాదని, వెనుజువెలాలో ఉన్న అపారమైన చమురు నిక్షేపాలపై ఆధిపత్యం కోసమే అమెరికా ఈ వ్యూహం పన్నిందని వారు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం వెనుజువెలా తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుని, రాజకీయంగా అస్థిరంగా ఉంది. ఇదే అదునుగా భావించి, ఆ దేశాన్ని ఆక్రమించుకునేందుకు అమెరికా ప్రయత్నిస్తోందని వారు ఆరోపిస్తున్నారు. సైనిక బలగాలను చూపించి బెదిరించే (గన్‌బోట్ డిప్లమసీ) ధోరణి ట్రంప్‌కు కొత్త కాకపోయినా, ఈసారి క్షేత్రస్థాయిలో సైన్యాన్ని మోహరించడం ఆందోళన కలిగిస్తోంది. ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తున్న ప్రపంచ దేశాలు, సంయమనం పాటించాలని అమెరికాకు సూచిస్తున్నాయి. ఈ ఉద్రిక్తతలు ఇలాగే కొనసాగితే కరేబియన్ ప్రాంతంలో తీవ్ర పరిణామాలు తప్పవని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## విశాఖలో
# పెట్రోల్ కంపెనీపై పిడుగు
### పరిస్థితిపై స్పందించిన ఏపీ హోం మంత్రి అనిత

**విశాఖపట్నం ,(లక్ష్యం న్యూస్):**
విశాఖపట్నం నగరంలో శనివారం నాడు భారీ వర్షాల నడుమ ఓ పెట్రోలియం కంపెనీలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుని కలకలం సృష్టించింది. ఈస్ట్ ఇండియా పెట్రోలియం కంపెనీ ప్రాంగణంలోని పెట్రోల్ ఫిల్టర్ ట్యాంక్‌పై పిడుగు నేరుగా పడటంతో ఒక్కసారిగా పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. దీంతో సమీప ప్రాంతాల్లో కాసేపు ఆందోళనకర వాతావరణం నెలకొంది. ప్రమాద సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన పలు ఫైరింజన్లతో ఘటనా స్థలానికి చేరుకున్నారు. వెంటనే మంటలను అదుపులోకి తెచ్చేందుకు చర్యలు చేపట్టారు. కొద్దిసేపటికే మంటలను పూర్తిగా నియంత్రించడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనపై ఏపీ రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత స్పందించారు. అగ్నిమాపక శాఖ ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది సకాలంలో స్పందించి మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చారని ఆమె తెలిపారు. ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా నియంత్రణలో ఉందని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హోం మంత్రి భరోసా ఇచ్చారు. ఉన్నతాధికారులు ప్రమాద స్థలంలోనే ఉండి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారని ఆమె వెల్లడించారు.

## హైకోర్టుకు
# సిట్ అధికారులు.

**విజయవాడ (లక్ష్యం న్యూస్):**
లిక్కర్ స్కాం కేసులో నిందితుల బెయిల్ ఆర్డర్స్‌పై తమ వాదనలను పరిగణనలోకి తీసుకోలేదని అంటున్నసిట్ అధికారులు. విజయవాడ ఏసీబీ కోర్టుఇచ్చిన 3 నిందితుల బెయిల్ ఆర్డర్స్‌పై స్టే విధించాలని హై కోర్టును కోరనున్నారు సిట్ అధికారులు. ఈరోజు ఆదివారం కావడంతో హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు సిట్ అధికారులు. అయితే, ఏసీబీ కోర్టు ఇచ్చిన బెయిల్ ఆర్డర్స్‌పై లీగల్ ఒపీనియన్ తీసుకున్నారు సిట్ అధికారులు.నిందితుల విడుదల..మద్యం కేసు నిందితులు ధనుంజయ రెడ్డి, కృష్ణ మోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పలకు బెయిల్ మంజూరు చేసింది ఏసీబీ కోర్టు. న్యాయస్థానం బెయిల్ మంజూరు చేయడంతో ముగ్గురు నిందితులను విడుదల చేశారు జైలు అధికారులు. అయితే కావాలనే ఆలస్యంగా విడుదల చేశారని ధనుంజయ రెడ్డి తెలిపారు. అనంతరం ముగ్గురు నిందితులు తమ నివాసాలకు వెళ్లిపోయారు

## మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణను
# తీవ్రంగా ఖండిస్తున్నాం



**విశాఖపట్నం: (లక్ష్యం న్యూస్):**
అవినీతి, దోపిడీ కోసం కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రయివేటు పరం చేస్తోందని... శాసనమండలి విపక్ష నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. విశాఖపట్నం లోని తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ దేశంలో మరే రాష్ట్రంలోనూ ఇలా ప్రయివేటు పరం చేయడం లేదని తేల్చి చెప్పారు. ప్రయివేటీకరణ చేయడం ద్వారా పేద విద్యార్థులను మెడికల్ విద్యకు దూరం చేస్తూ వారి ఉసురుపోసుకోవద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మరోవైపు రైతులకు బస్తా యూరియా ఇవ్వడం కూడా చేతకాని ప్రభుత్వ అసమర్థతను ప్రశ్నిస్తే... కేసులు పెడతామంటూ బెదిరిస్తున్న చంద్రబాబు వైఖరిని బొత్స తీవ్రంగా తప్పుపట్టారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈనెల 9వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఆర్డీఓ కార్యాలయాల వద్ద నిరసన చేపడతామన్నారు. ఇంకా ఆయన ఏమన్నారంటే...

**దోపిడీ ప్రభుత్వమిది**
ప్రభుత్వంలో ఉన్న పెద్దలందరూ ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రయివేటు పరం చేయడానికి ఏకంగా కేబినెట్ లోనే నిర్ణయం తీసుకున్నారు. దీనిపై ప్రజలందరూ ఆలోచన చేయాలి. ఈ ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గాలను, ప్రజల పట్ల నిర్లక్ష్యంతో వారి దోపిడీ కోసం ప్రయివేటీకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రభుత్వ రంగంలో వైద్య విభాగాన్ని ఏ రాష్ట్రంలో ఇలా ప్రయివేటు పరం చేసిన దాఖలాలు లేవు. ఇప్పటికే ప్రారంభమైన వాటిని ప్రయివేటు పరం చేయాలనుకోవడం దుర్మార్గం.

**మా ప్రభుత్వంలో 17 మెడికల్ కాలేజీల నిర్మాణం**
జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వ హయాంలో 17 మెడికల్ ప్రభుత్వ వైద్య కళాశాలల స్థాపనకు నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే 5 వైద్య కళాశాలల నిర్మాణం పూర్తై తరగతులు కూడా ప్రారంభమయ్యాయి. మిగిలిన 12 కాలేజీలలో మరో 5 ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. మరో 7 కాలేజీలు నిర్మాణ పనులుకు టెండర్లు పూర్తికాబోతున్న దశలో ఉన్నాయి. వీటి నిర్మాణానికి మొత్తం రూ.8 వేల కోట్లకు పైగా నిధులు అవసరమని నిర్ణయించగా వీటిలో 3 కళాశాలలకు కేంద్రం నిధులు సమకూర్చగా, మిగిలిన వాటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వమే సొంతంగా నాబార్డ్ రుణ సౌకర్యంతో నిర్మాణం పూర్తి చేయాలని నిర్ణయించాం. దురదృష్టవశాత్తూ 2022 వరకు దాదాపు రెండేళ్ల పాటు కోవిడ్ మహమ్మారి వల్ల చాలా ఇబ్బందికరమైన పరిస్థితులు తలెత్తాయి. ఇవాళ పెద్ద, పెద్ద మాటలు మాట్లాడుతున్న నాయకులు, వ్యక్తులు ఎవరూ కూడా ఆ రోజు ఇంట్లోంచి బయటకే రాలేదు. అయినా కూడా రెండేళ్లలో రూ.2వేల కోట్లకుపైగా మెడికల్ కాలేజీల కోసం ఖర్చు చేసి.. విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల జిల్లాల్లో మెడికల్ కాలేజీలలో అడ్మిషన్లు కూడా ప్రారంభించాం. ఇది మా ప్రభుత్వానికి గర్వకారణమైన అంశం.

**ప్రయివేటు రంగం అంటే చంద్రబాబుకి ప్రీతి**
ప్రభుత్వాలు ప్రజా సంక్షేమం కోసం ఆలోచన చేయాలే తప్ప.. వారి దోపిడీ, స్వార్థం కోసం ప్రయివేటీకరణ చేయాలనుకోవడం అత్యంత దురదృష్టకరం. ప్రయివేటు రంగం అంటే చంద్రబాబుకి ఎనలేని ప్రీతి. అందుకే వామపక్షాలు చాలా ఏళ్ల క్రితమే చంద్రబాబును ప్రపంచబ్యాంకు జీతగాడు అని మాట్లాడిన విషయం అందరికీ తెలుసు. ఆ రోజు నుంచి కూడా ప్రభుత్వ రంగంలో ప్రజాసౌలభ్యం కోసం ఏదైనా కార్యక్రమం జరిగితే దాన్ని ప్రయివేటు రంగానికి కట్టబెట్టడం చంద్రబాబు నైజం. 10 మెడికల్ కాలేజీలనీ ప్రయివేటుకి అప్పగించాలన్నకేబినెట్ లో నిర్ణయం తీసుకున్నారు. ఇంకా ప్రారంభం కాని కాలేజీలు 5 ఉన్నాయి... పులివెందులలో మెడికల్ కాలేజీకి సీట్లు ఎంసిఐ కేటాయిస్తే మాకు వద్దు అని తిరస్కరించిన ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమే. ఇది చాలా దురదృష్టకరం. ప్రజారోగ్యాన్ని తీసుకెళ్లి ప్రయివేటు వ్యక్తుల చేతుల్లో పెట్టి వారి దయాదాక్షిణ్యాల మీద సామాన్యుల ఆరోగ్యాన్ని నెట్టే దీనస్థితికి తీసుకెళ్లడం మంచి సాంప్రదాయం కాదు.

## సంవిత్ స్కూల్ ఏపీలోనూ
# ఏర్పాటుచేయాలి



**(కర్ణాటక నుంచి)**
ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆదివారం నాడు కర్ణాటక రాష్ట్రం మాండ్య జిల్లా నాగమంగల తాలూకాలోని ప్రముఖ సామాజిక, ఆధ్యాత్మిక కేంద్రం శ్రీ ఆదిచుంచనగిరి మహాసంస్థాన మఠాన్ని సందర్శించారు. 18 వందల ఏళ్ల చరిత్ర కలిగిన ఈ మఠం జ్ఞానానికి, భక్తికి, సేవకు చిహ్నం. ఈ సందర్భంగా క్షేత్రంలోని శ్రీ కాలభైరవేశ్వర స్వామివారిని దర్శించుకుని మంత్రి లోకేశ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ ఆదిచుంచనగిరి మహాసంస్థాన మఠం చేపడుతున్న వివిధ సేవా, ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఆసక్తిగా పరిశీలించారు. ఈ సందర్భంగా, మఠం 72వ పీఠాధిపతి జగద్గురు శ్రీ నిర్మలానందనాథ మహాస్వామిజీ ఆశీర్వాదం పొందారు. మఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాఠశాలలు, మెడికల్ కాలేజ్, హాస్పిటల్, యూనివర్సిటీని ఏపీ మంత్రి నారా లోకేశ్ సందర్శించారు. అనంతరం మఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంవిత్ పాఠశాలల గురించి ప్రత్యేకంగా అడిగితెలుసుకున్నారు. పేద విద్యార్థులకు ఎటువంటి ఖర్చు లేకుండా 6వ తరగతి నుండి ఇంటర్ వరకూ అన్ని వసతులతో కూడిన విద్యను అందిస్తున్నాం అని మఠం నిర్వాహకులు తెలిపారు. అంతేకాకుండా ఇంటర్ పూర్తయిన తరువాత ఏ రాష్ట్రంలో డిగ్రీ చదవాలి అనుకున్నా మఠం ఆర్థిక సహాయం అందిస్తుంది అని తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లో పేద విద్యార్థులకు ఉపయోగపడేలా సంవిత్ పాఠశాల ప్రారంభించాలని మంత్రి నారా లోకేశ్ కోరగా పీఠాధిపతి జగద్గురు శ్రీ నిర్మలానందనాథ మహాస్వామిజీ అందుకు అంగీకరించారు.

# పాక్ లో పేలుడు..




**(పాక్ నుంచి)**
స్టేడియంలో మ్యాచ్ జరుగుతుండగా బాంబు పేలుడు చోటుచేసుకుంది. దీంతో మ్యాచ్ చూడడానికి వచ్చిన ప్రేక్షకుడు ఒకరు అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు. పలువురు గాయపడ్డారు. పాకిస్థాన్ లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్ లో జరిగిందీ దారుణం. పేలుడు ధాటికి మైదానంలో దట్టమైన పొగలు వ్యాపించాయి. దీంతో ఆటగాళ్లు, ప్రేక్షకులు భయంతో పరుగులు తీశారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇంప్రూవైజ్డ్ పరికరాన్ని ఉపయోగించి దుండగులు పేలుడుకు పాల్పడ్డారు. ఈ ఘటనలో పలువురు చిన్నారులు గాయపడ్డారని, వారిని స్థానిక ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నామని పోలీసులు వెల్లడించారు

# ఆనంద్ మహీంద్రా ఆసక్తికర వ్యాఖ్యలు

**– చూడటానికి అద్భుతంగా ఉందంటూ ప్రశంస**

**(లక్ష్యం న్యూస్):**సాగరనగరం విశాఖపట్నంలోని కైలాసగిరి కొండపై నూతనంగా నిర్మించిన గ్లాస్ స్కైవాక్‌పై ప్రముఖ పారిశ్రామికవేత్త, మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా ఆసక్తికరంగా స్పందించారు. ఈ స్కైవాక్ చూడటానికి మహా అద్భుతంగా ఉందని ప్రశంసిస్తూనే, తనకు ఎత్తైన ప్రదేశాలంటే భయమని, అందుకే అక్కడికి వెళ్లే సాహసం చేయలేకపోవచ్చని సరదాగా వ్యాఖ్యానించారు. వచ్చే వారం ప్రారంభం కానున్న ఈ పర్యాటక ఆకర్షణపై ఆనంద్ మహీంద్రా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.విశాఖలోని ఈ కొత్త స్కైవాక్ గురించి ఆనంద్ మహీంద్రా మాట్లాడుతూ, "ఇది చూడటానికి ఎంతో అద్భుతంగా ఉంది. కానీ నాకు, ఎత్తైన ప్రదేశాలకు మధ్య ఓ సంక్లిష్టమైన సంబంధం ఉంది. అందుకే ప్రస్తుతానికి ఇంటి దగ్గరే ఉండి వీడియోలలో ఈ దృశ్యాలను చూసి ఆస్వాదిస్తాను" అని తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. ఆయన మాటలు ఈ ప్రాజెక్టుపై దేశవ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తించాయి.కైలాసగిరిపై నిర్మించిన ఈ గ్లాస్ స్కైవాక్ సుమారు 262 మీటర్ల (860 అడుగులు) ఎత్తులో ఉంది. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన స్కైవాక్‌లలో ఒకటిగా దీనికి గుర్తింపు లభించనుంది. ప్రస్తుతం ప్రపంచంలో అత్యంత ఎత్తైన, పొడవైన గ్లాస్ బ్రిడ్జి రికార్డు చైనాలోని



జాంగ్‌జియాజీ వంతెన పేరిట ఉంది. ఇది 300 మీటర్ల ఎత్తు, 430 మీటర్ల పొడవుతో సందర్శకులను ఆకట్టుకుంటోంది. ఇప్పుడు విశాఖ స్కైవాక్ కూడా అంతర్జాతీయ స్థాయిలో పర్యాటకులను ఆకర్షిస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రారంభానికి ముందే జాతీయ స్థాయిలో ఇంతటి ప్రచారం లభించడం విశేషం.

# చిలకలూరిపేటలో బైపాస్‌పై రైతుల నిరసన

**చిలకలూరిపేట సెప్టెంబర్ 7(లక్ష్యంన్యూస్)**
పిడుగురాళ్ల నుంచి వాడరేవువరకు నిర్మిస్తున్న హైవే, రోడ్డు విస్తరణ కోసం భూములు ఇచ్చిన రైతులకు పరిహారం చెల్లించడంలో ఆలస్యం జరుగుతోందని నిరసిస్తూ చిలకలూరిపేట బైపాస్ వద్ద రైతులు ఆందోళన చేపట్టారు. బొప్పూడి, పసుమర్రు గ్రామాల రైతులు బైక్ ర్యాలీగా వచ్చి తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ రోడ్డు నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నప్పటికీ, భూములు ఇచ్చిన రైతులకు మాత్రం ఇప్పటికీ డబ్బులు చెల్లించలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులతో కలిసి నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం కూడా ఈ నిరసనలో పాల్గొన్నారు.బొప్పూడి నుంచి పసుమర్రు గ్రామాల మధ్య రహదారిపై నిరసన తెలిపిన రైతులు, అనంతరం వింజనంపాడు వెళ్లే మార్గంలో రోడ్డుపై బైఠాయించి బైపాస్ పనులు చేపట్టేవారు వెంటనే తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యంతో పాటు, తెలుగుదేశం రైతు రాష్ట్ర కార్యదర్శి గుర్రం నాగపూర్ణ చంద్ర రావు, తెలుగు రైతు నియోజకవర్గ అధ్యక్షులు అంబటి సోంబాబు, గుంటు కోటేశ్వరరావు, గుంటు హరిబాబు, నవతరం పార్టీ మహిళా నాయకురాలు షేక్ షమ్మీ, బత్తుల దానయ్య, బత్తుల శివ, మరియు బొప్పూడి, పసుమర్రు గ్రామాల రైతులు పాల్గొన్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.





# చోరీ చేసిన నిందితుల పై పోలీసులు వెంటనే చర్యలు తీసుకోవాలి...

**యన్టీఆర్ జిల్ల నందిగామ (లక్ష్యం న్యూస్):**
అనాసాగరం లో తాటి వెంకటనారాయణ వారి ఇంటి లో చోరీ చేసిన నిందితుల పై పోలీసులు వెంటనే చర్యలు తీసుకొని, సొమ్మును స్వాధీనం చేసుకొని బాధితులకు సత్వరమే న్యాయం చేయాలి. నందిగామ పట్టణ పోలీసుల ను డిమాండ్ చేసిన బిజెపి . పార్టీ సీనియర్ నాయకులు బిజెపి. " సైద " యన్టీఆర్ జిల్ల నందిగామ లో గల బిజెపి. పార్టీ కార్యాలయం లో ఆదివారం నాడు సీనియర్ నాయకులు బిజెపి . " సైద " మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఎన్టీఆర్ జిల్ల నందిగామ పట్టణ శివారు అనాసాగరం కు చెందిన తాటి వెంకటనారాయణ S/O తాటి పిచ్చయ్య వారి ఇంటి లో తేది బీ 13 - 6 - 2024 సం,, న తాడేపల్లిగూడెం వెళ్లి తేదీ బీ 18 - 6 - 2024 తిరిగి వచ్చి చూసుకోగా ఇంటిలో దొంగలు పడి బంగారము, వెండి ,నగదు సుమారుగా 6 లక్షల రూ.,, విలువ కలిగిన సొమ్ము దొంగిలించ బడినట్లుగా గుర్తించి నందిగామ పట్టణ పోలీసుల




కు ఫిర్యాదు చేయడం జరిగిందని సీనియర్ బిజెపి. పార్టీ నాయకులు, బిజెపి. " సైద " వారి ద్వారా బాధితుడు మీడియా వారికి తెలియజేయడం జరిగింది .పోగొట్టుకున్న సొమ్ము కోసం , పోలీసులు చుట్టూ తిరిగి తిరిగి తాను అనారోగ్యానికి గురయ్యానని మీడియా ముందు వాపోయిన బాధితుడు తాటి వెంకటనారాయణ.ఈ సందర్భంగా బిజెపి. సైద మాట్లాడుతూ ఈ దొంగతనం జరిగి సుమారుగా సంవత్సరం మూడు నెలలు కావచ్చిన పోలీసులు చోరీ చేసిన వారి పై ఎటువంటి చర్యలు తీసుకోలేదని, తమ సొత్తును తమకు స్వాధీన పరచలేదని, తమకు పోగొట్టుకున్న సొమ్ము ను అప్పజెప్పలేద ని ఇప్పటికైనా దొంగతనానికి పాల్పడిన నిందితులపై తగు చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని నందిగామ పట్టణ పోలీసులను డిమాండ్ చేశారు.ఈ విషయమే పోలీసు ఉన్నతాధికారులను కలవడం జరిగిందని మీడియాకు తెలియజేశారు.తమ సమస్యల పరిష్కారాల కోసం ఫిర్యాదు చేయటానికి వచ్చిన సాధారణమైన ప్రజల తో గౌరవంగ, మర్యాదగా వ్యవహరించాలని నందిగామ పట్టణ పోలీసు వారికి బిజెపి. " సైద " మీడియా వారి ద్వారా సూచించారు. సత్వరమే బాధితులకు న్యాయం చేయాలని నందిగామ పోలీసు వారిని మీడియా ద్వారా బిజెపి . " సైద " డిమాండ్ చేశారు.

# వైద్య విద్యను జగన్ వ్యాపార వస్తువుగా మార్చారు : ప్రత్తిపాటి

**ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించని జగన్, మెడికల్ కాలేజీలు కట్టానంటే ప్రజలు నమ్ముతారా? : ప్రత్తిపాటి**


**చిలకలూరిపేట సెప్టెంబర్ 7 (లక్ష్యంన్యూస్)**
తన పాలనలో వైద్య విద్యను జగన్ వ్యాపార వస్తువుగా మార్చారు. ప్రకృతి వనరులు, ప్రభుత్వ ఆస్తులు అమ్మినట్టే మెడికల్ సీట్లు అంగడి సరుకుగా మార్చిన ఘనుడు జగన్. భావివైద్యుల బంగారు భవిష్యత్తును తన అవినీతికి పణంగా పెట్టిన డబ్బుమనిషి. కళాశాలలు నిర్మించకుండా, వసతులు లేకుండా మొక్కుబడిగా ప్రారంభించి వ్యక్తిగత ప్రతిష్ట పెంచుకోవడానికి జగన్ ఆరాటపడ్డారు. రాష్ట్రప్రభుత్వం నుంచి రూపాయి విడుదల చేయకుండా కాలేజీలు ఎలా నిర్మించారో జగన్ చెప్పాలి. నిధులు ఇవ్వకుండా 17 మెడికల్ కాలేజీలు తానే కట్టించినట్టు, రాష్ట్రానికి కొత్తగా వైద్యవిద్యను పరిచయం చేసినట్టు దుష్ప్రచారం చేసుకోవడం జగన్ లాంటి అవకాశవాదికే చెల్లింది. ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించని వారు మెడికల్ కాలేజీలు కట్టారంటే ప్రజలు నమ్ముతారా? జగన్ ఎగనామం పెట్టిన రూ.4,300 కోట్ల బకాయిలు కూటమి ప్రభుత్వం చెల్లించింది నిజం కాదా? అబద్ధమనే బురదలో పెరిగిన అవినీతి చెట్టుకు కాసిన పిచ్చికాయ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ. ఆ కాయ విషం రుచిచూసే ఐదేళ్లపాటు ఏపీ ప్రజలు నరకయాతన పడ్డారు. ఒక వైద్యుడి కొడుకుగా పుట్టి ... వైద్యవిద్యను నిర్లక్ష్యం చేసినందుకు జగన్ నిజంగా సిగ్గుపడాలి. రాష్ట్ర వైద్యరంగాన్ని భ్రష్టు పట్టించి, ప్రభుత్వ వైద్యాన్ని నీరుగార్చి, కల్తీమద్యంతో పేదల ఉసురు తీసిన పాపం జగన్ కుటుంబాన్ని తరతరాలు వెంటాడుతుంది." అని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఒక ప్రకటనలో తెలిపారు.



# యన్టీఆర్ జిల్ల చందర్లపాడు మండలం తుర్లపాడు గ్రామం

తుర్లపాడు గ్రామం లో వినాయకుని నిమజ్జనం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మరియు నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ కోట వీరబాబు వినాయకుని నిమజ్జనంతో పాటు తెదేపా. ప్రభుత్వం వారి సూపర్ సిక్స్ పథకాలను గురించి ట్రాక్టర్లకు ఫ్లకార్డులను ఏర్పాటు చేసి ట్రాక్టర్ల ర్యాలీ ద్వారా ప్రజలకు తెలియజేసిన తుర్లపాడు గ్రామ కూటమి నాయకులు.యన్టీఆర్ . జిల్ల చందర్లపాడు మండలం తుర్లపాడు గ్రామం లో తెలుగుదేశం పార్టీ వారి ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన వినాయకుని నిమజ్జనోత్సవం కార్యక్రమాన్ని కూటమినేతలతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మరియు నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ కోట వీరబాబు.అంగరంగ వైభవంగా వినాయకుని నిమజ్జనోత్సవం కార్యక్రమం తో పాటుగా ట్రాక్టర్లకు ఫ్లకార్డులను ఏర్పాటు చేసి భారీ ర్యాలీతో, మహిళలతో, చిన్నారులతో కోలాటం కూడా ఏర్పాటు చేసి తుర్లపాడు గ్రామ పురవీధులలో సూపర్ సిక్స్ పథకాలను గురించి కూడా ప్రజలకు తెలియజేయడం జరిగింది.తమ ఆహ్వానాన్ని మన్నించి తుర్లపాడు గ్రామ వినాయక నిమజ్జనం కార్యక్రమానికి విచ్చేసిన నందిగామ నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి తంగిరాల సౌమ్య వారికి, నాగార్జునసాగర్ లాల్ బహదూర్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వ కార్యదర్శి, పామర్రు నియోజకవర్గ పరిశీలకులు కోట వీరబాబు వారికి, చందర్లపాడు మండల పార్టీ అధ్యక్షులు మేకల సుధాకర్





వారికి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ వెంకట శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి దుద్దుకూరు శ్రీనివాసరావు , నందిగామ మున్సిపాలిటీ చైర్మన్ శ్రీమతి మండవ కృష్ణ కుమారి వారికి, కొండపల్లి మున్సిపాలిటీ ఛైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు వారికి, జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు శ్రీమతి కందుల కల్పన వారికి,మండల తెలుగు యువత అధ్యక్షులు రాయిడి సదాశివరావు, కాసరబాద గ్రామ తెదేపా . పార్టీ అధ్యక్షులు గోకర్ల నరసింహారావు, చందర్లపాడు చెరువు కమిటీ ఛైర్మన్ కట్టా స్వామి , బూత్ కమిటీ కన్వీనర్ మన్నే వేణు , బొబ్బిళ్ళపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు బిట్టు సాంబశివరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సజ్జాఅజయ్ , నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు చింతోటి మౌళేశ్వరరావు , జిల్లా ITDP. అధ్యక్షులు చిరుమామిళ్ల కృష్ణ , రాష్ట్ర B.C సెల్ కార్యదర్శి మనబోతుల శ్రీరామ్ , తోటరావులపాడు పార్టీ నాయకులు హనుమంతరావు ,మల్లేశ్వర రావు, రాష్ట్ర S.C. సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జక్కుల రామారావు , నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి హాజరైన తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మా హృదయ పూర్వకమైన ధన్యవాదాలు తెలియజేసిన తుర్లపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు డిసీ. వైస్ . ఛైర్మన్ దాసరి వెంకట నరసింహారావు(శెట్టి), ఆదిమూలం అప్పారావు, ఆదిమూలం నరేంద్ర, నందిగామ నియోజకవర్గ బిసి.సెల్.నాయకులు పోల్నీడి విజయ కృష్ణ బాబు తదితరులు పాల్గొన్నారు.వినాయక నిమజ్జ నోత్సవం సందర్భంగా తుర్లపాడు గ్రామంలో శాంతిభద్రతలకు ఎటువంటి ఆటంకం కలగకుండా ఎస్సై. ధర్మరాజు వారి ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# వినాయక చవితి పందిరి వద్ద యువ నాయకులు చరణ్ తేజ ప్రత్యేక పూజలు

## మూడు లడ్డూలను సొంతం చేసుకున్న చరణ్ తేజ

**చిలకలూరిపేట సెప్టెంబర్ 7 (లక్ష్యంన్యూస్)**
పట్టణంలోని 25వ వార్డు జగు పాలెం వినాయక పందిరి వద్ద జరిగిన గణపతి లడ్డు వేలంలో మండలనేని చరణ్ తేజ మూడు లడ్డూలను దక్కించుకున్నారు.లడ్డుల వేలంపాటలో అత్యధిక ధర పలికిన ఈ మూడు లడ్డూలను సొంతం చేసుకున్న నియోజకవర్గ జనసేన యువ నాయకులు చరణ్ తేజను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జగపాలెంలో ప్రత్యేక ఊరేగింపు నిర్వహించారు. ఈ వేడుకలో భాగంగా యువ నాయకులు చరణ్ తేజ చేత పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వదించారు. చరణ్ తేజ సాధించిన విజయాన్ని స్థానికులు అభినందించారు.ఈ వేడుకలో పాల్గొన్నవారందరికీ యువ నాయకులుచరణ్ తేజ కృతజ్ఞతలు తెలిపారు.



## చంద్రగ్రహణము సందర్భముగా వైకుంఠపురం


# ఆలయం మూసివేత





**తెనాలి సెప్టెంబర్07(లక్ష్యంన్యూస్)**
పట్టణములోని వైకుంఠపురంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానము నందు ఆదివారం చంద్రగ్రహణము సందర్భముగా మధ్యాహ్నం 12గంటల10 నిమిషాలకు శ్రీ స్వామి అమ్మవారలకు మహానివేదన,తదుపరి అవసర నివేదన సమర్పించి ఆలయము తీర్మానము చేయుట జరిగినది.సోమవారం ఉదయం దేవాలయము తెరచి ఆలయ శుద్ధి, సంప్రోక్షణలు జరిపిన అనంతరం ఉదయం 10గంటల నుండి భక్తులకు శ్రీ స్వామి అమ్మవారల దర్శనము, పూజలు యధావిదిగా జరుగునని దేవస్థాన కార్యనిర్వహణాధికారి వి. అనుపమ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# ఇబ్రహీం కు ముస్లిం యువతరం అభినందనలు



**మంగళగిరి సెప్టెంబర్ 07 ( లక్ష్యం న్యూస్)**
మంగళగిరి పాత బస్టాండ్ సెంటర్ గుడ్ విల్ ముస్లిం సంక్షేమ కార్యాలయం వద్ద అమెరికాలో ఉంటున్న ముస్లిం యువతరం కన్వీనర్ హాజీ ఎండీ ఇక్బాల్ అహ్మద్ ఆదేశాల మేరకు ఆదివారం ఇటీవల రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితమైన మహమ్మద్ ఇబ్రహీంను యువతరం నాయకులు కలిసి అభినందించారు. ఇబ్రహీం చే నాయకులు కేక్ కట్ చేయించి ఆయన్ని శాలువాలతో సత్కరించి, బొకేలు అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడారు. నాడు ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకుడిగా ఉండి, ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ పిలుపుతో పార్టీలో చేరి, పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న ఇబ్రహీం కు డైరెక్టర్ పదవి రావడం సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గంలో ముస్లింలకు నామినేట్ పదవులలో రాష్ట్రస్థాయి పదవులు ఇచ్చి, ముస్లింలకు పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ కు వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం యువతరం అధ్యక్ష కార్యదర్శులు అక్బర్ ఆలీ, అన్వర్, న్యాయవాది సౌకత్, యువతరం నాయకులు గల్ఫ్ సుభాని, భాషిత్, షేక్ జానీ, రషీద్, రఫీ, ఖాదరి, జిలాని, అన్వర్, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ మన్నెం రమేష్ బాబు, టీడీపీ నాయకులు జమ్ముల శ్రీనివాసరావు, రంగిశెట్టి పెద్దబ్బాయి, ఇస్మాయిల్, ఎండీ రఫీ అండ్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు అన్నదానం...



**మంగళగిరి సెప్టెంబర్ 07 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
మంగళగిరి శివాలయం ఎదుట రోడ్డులో శ్రీ రత్నగర్భ సిద్ధి గణపతి దేవాలయం వద్ద శివ భక్త బృందం ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. అనంతరం భక్త బృందం ప్రతినిధులు మాట్లాడారు. రామాంజనేయులు బ్రదర్స్ దాతలు సహకారంతో గత 33 సంవత్సరాల నుంచి ప్రతి నెల అమావాస్యకు సమీపంలో వచ్చే ఆదివారం రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహించుకుంటూ రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ మన్నెం రమేష్ బాబు, శివ భక్త బృందం ప్రతినిధులు గుండా రామాంజనేయులు, అన్నపురెడ్డి రామకృష్ణారెడ్డి, యడ్ల గురునాథం, ఆంజనేయ ప్రసాద్, కే శ్రీనివాసరావు, అవ్వారు వెంకటేశ్వరరావు, పంచల శివన్నారాయణ, కుర్రి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ దుర్గా మల్లేశ్వర స్వాములు పౌర్ణమి వల్ల

## ఇంద్రకీలాద్రి చుట్టూ గిరి ప్రదక్షణ

**ఇంద్రకీలాద్రి, లక్ష్యం న్యూస్**

**07/09/2025**



ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం పౌర్ణమి గడియలలో గిరి ప్రదక్షిణ అత్యంత శోభాయమానంగా జరిగింది.విజయవాడ: ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన కనకదుర్గ అమ్మవారి పౌర్ణమి గిరి ప్రదక్షిణ ఆదివారం వేకువజామున అత్యంత వైభవంగా జరిగింది. అమ్మవారి గిరి ప్రదక్షిణ ప్రారంభానికి ముందు ఆలయ కార్యనిర్వహణాధికారి వి.కె. శీనానాయక్ గారు ప్రత్యేక పూజలు నిర్వహించి, దృష్టి దోష నివారణకు గుమ్మడికాయను కొట్టారు. గిరి ప్రదక్షిణలో అశేష భక్తజనం ఉత్సాహంగా పాల్గొన్నారు. వేకువజామునే వేలాది మంది భక్తులు గిరి ప్రదక్షిణలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. కనుల పండువగా జరిగిన ఈ దృశ్యాన్ని తిలకించిన భక్తులు ఆనందంలో మునిగిపోయారు. పౌర్ణమి గిరి ప్రదక్షిణ విజయవంతంగా ముగిసింది.పౌర్ణమి రోజున ఇంద్రకీలాద్రి చుట్టూ గిరి ప్రదక్షిణ చేయడం వల్ల కోరికలు నెరవేరి, సుఖసంతోషాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. గిరి ప్రదక్షిణ సాంప్రదాయాన్ని అనుసరించి వేలాది మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆశీస్సులు పొందుతారు.ఆధ్యాత్మిక వాతావరణం: ఈ గిరి ప్రదక్షిణలో ఆలయ పి. ఆర్. వొ శ్రీ కె. గంగాధర్ భక్తిగీతాలు, కోలటాలు మరియు సంప్రదాయ జానపద కళా ప్రదర్శనలతో ఆధ్యాత్మిక వాతావరణం మధ్య గిరిప్రదక్షిణ శోభాయ మానంగా జరిగింది .

# కొత్త దశలోకి భారత్?చైనా సంబంధాలు

**న్యూఢిల్లీ,(లక్ష్యం న్యూస్):**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన టారిఫ్‌లు భారత్‌పై ఒత్తిడి పెంచిన నేపథ్యంలో, భారత్?చైనా సంబంధాలు కొత్త దశలోకి అడుగుపెడుతున్నాయి. 2020 గల్వాన్ ఘర్షణ తర్వాత ఉద్రిక్తతలతో నిండిన ఈ సంబంధాలు, ఇప్పుడు ఆర్థిక, రాజకీయ అవసరాల ఆధారంగా సానుకూల మార్పుల వైపు సాగుతున్నాయి. మరోవైపు భారత్‌కు అనేక ప్రశ్నలు ఎదురవుతున్నాయి. కానీ మొదటి సమాధానం ట్రంప్ టారిఫ్ వారే చైనా?భారత్‌ను దగ్గర చేశాయి.ట్రంప్ పరిపాలన భారత్‌పై 50 శాతం వరకు టారిఫ్‌లను విధించడం, రష్యా నుంచి చమురు కొనుగోళ్లను సాకుగా చూపడం ద్వారా భారత్?అమెరికా సంబంధాలకు గట్టి దెబ్బ తీసింది. ఈ టారిఫ్‌లు భారత ఎగుమతులు, ముఖ్యంగా వస్త్రాలు, రత్నాలు, ఆభరణాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఫలితంగా, భారత్ తన ఆర్థిక స్థిరత్వం కోసం చైనాతో వాణిజ్య సంబంధాలను బలోపేతం చేసుకునే దిశగా అడుగులు వేస్తోంది. 2024 అక్టోబర్‌లో రష్యాలో జరిగిన బ్రిక్స్ సదస్సులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భేటీ, షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సీఓ) సమావేశాల్లో ఇరు దేశాల నాయకుల సమావేశం ఈ మార్పుకు నాంది పలికింది. అమెరికా ఒత్తిడి ఎదుర్కొనేందుకు భారత్, చైనా కలిసి నిలబడాలనే సందేశాన్ని ఈ సమావేశాలు ఇచ్చాయి. చైనా కూడా ఈ టారిఫ్‌లను వ్యతిరేకిస్తూ, భారత్‌తో సహకారాన్ని పెంచుకునే దిశగా చర్యలు తీసుకుంటోంది. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో చైనా రాయబారి జు ఫీహాంగ్, ఇరు దేశాల స్నేహం ఆసియా, ప్రపంచ ఆర్థిక వృద్ధికి మేలు చేస్తుందని పేర్కొన్నారు.2020 గల్వాన్ లోయ ఘర్షణలో 20 మంది భారత సైనికులు, నలుగురు చైనా సైనికుల మరణం ఇరు దేశాల మధ్య సంబంధాలను తీవ్రంగా దెబ్బతీసింది. లద్దాఖ్‌లోని వాస్తవాధీన రేఖ (ఎల్‌ఏసీ) వెంబడి ఇరు దేశాలు భారీగా సైన్యాన్ని మోహరించాయి, ఇది మూడు నాలుగేళ్లపాటు ఉద్రిక్తతలను కొనసాగించింది. అయితే, 2014 తర్వాత చైనా భారత భూభాగంలో ఒక్క అంగుళం కూడా స్వాధీనం చేసుకోలేదని, గల్వాన్, డోక్లాం వంటి ప్రాంతాల్లో భారత సైన్యం దృఢంగా నిలబడిందని గమనించాలి. ఇక 1962 భారత్?చైనా యుద్ధంలో చైనా అక్సాయ్ చిన్‌లో 30 వేల చ.కి.మీ భూమిని ఆక్రమించుకుంది. ఆ తర్వాత కూడా అనేక సందర్భాల్లో చైనా సరిహద్దు అతిక్రమణలకు పాల్పడింది. అయితే, ఇటీవలి కాలంలో చైనా యుద్ధం కాకుండా శాంతి, సహకారాన్ని కోరుకుంటున్నట్లు కనిపిస్తోంది. 2024లో ఎస్‌సీవో సమావేశం తర్వాత చైనా సైనికులను ఉపసంహరించుకోవడం, కమాండెంట్ స్థాయి చర్చలు, విదేశాంగ మంత్రుల పరస్పర పర్యటనలు ఈ దిశలో సానుకూల సంకేతాలు.భారత ఆర్థిక స్థిరత్వం ఈ కొత్త విధానానికి పునాదిగా నిలుస్తోంది. 655 బిలియన్ డాలర్ల విదేశీ మారక నిల్వలు, 1% కన్నా తక్కువ జీడీపీ లోటు, నెలవారీ 68.7 బిలియన్ డాలర్ల ఎగుమతులు, 2.4% రిటైల్ ఇన్‌ఫ్లేషన్, 8.9% సివిల్ ఉత్పాదక రంగ వృద్ధి, 7.8% స్టీల్ వినియోగం వంటి గణాంకాలు భారత్ యొక్క ఆర్థిక బలాన్ని సూచిస్తున్నాయి. ప్రపంచంలో ఐదో అతిపెద్ద స్టాక్ మార్కెట్‌గా, 81 బిలియన్ డాలర్ల విదేశీ పెట్టుబడులతో భారత్ ఆర్థిక శక్తిగా ఉద్భవిస్తోంది. ఈ బలమైన ఆర్థిక నేపథ్యంలో భారత్ యుద్ధాన్ని కోరుకోవడం లేదు. అదే సమయంలో, చైనాతో వాణిజ్య సంబంధాలను బలోపేతం చేసుకుంటూనే, స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా చైనాపై ఆధారపడటాన్ని తగ్గించింది. గల్వాన్ ఘటన తర్వాత నీటిలో కరిగే ఎరువుల తయారీ టెక్నాలజీని అభివృద్ధి చేసుకోవడం ద్వారా చైనా నుంచి ఎరువుల దిగుమతులను గణనీయంగా తగ్గించింది.భారత్ చైనాతో సంబంధాలను మెరుగుపరుచుకుంటున్నప్పటికీ, పూర్తిగా నమ్మడం లేదు. 1962 యుద్ధం, నెహ్రూ హయాంలో చైనా దురాక్రమణలు, టిబెట్ విషయంలో అనుమానాలు వంటి గత అనుభవాల నేపథ్యంలో భారత్ అతి జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. విదేశాంగ మంత్రి జైశంకర్ ప్రతిపాదించిన ఎనిమిది సూత్రాలు సరిహద్దు ఒప్పందాలకు కట్టుబడటం, ఎల్‌ఏసీని గౌరవించడం, శాంతి కొనసాగించడం చైనాతో సంబంధాలను నిర్వహించడంలో భారత్ యొక్క వ్యూహాత్మక దృష్టిని చూపిస్తున్నాయి. అదే సమయంలో, భారత్ అమెరికా ఆధిపత్యానికి చెక్ పెట్టేందుకు రష్యా, చైనా, జపాన్ వంటి దేశాలతో వాణిజ్య, రాజకీయ సంబంధాలను బలోపేతం చేస్తోంది. జపాన్‌తో 10 బిలియన్ డాలర్ల వాణిజ్య ఒప్పందం, బుల్లెట్ రైలు చర్చలు, ఆగ్నేయాసియా దేశాలతో వాణిజ్య ఒప్పందాలు భారత్ యొక్క బహుముఖ విధానాన్ని సూచిస్తున్నాయి. ఈ వ్యూహం ద్వారా భారత్ చైనాకు దగ్గరవుతూనే, దాని ఆధిపత్యానికి లొంగకుండా, అమెరికా ఒత్తిడిని తట్టుకునే సమతూక విధానాన్ని అవలంబిస్తోంది.

# విశాఖ చుట్టూ పార్టీల చక్కెర్లు




**విశాఖపట్టణం,(లక్ష్యం న్యూస్):**
సరిగ్గా గమనిస్తే ఏపీలోని ప్రధాన పొలిటికల్ పార్టీలన్నీ వైజాగ్ మీదే పూర్తి ఫోకస్‌తో పని చేస్తున్నాయి. వ్యూహాలు రచిస్తున్నాయి. ఇప్పటికే రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో బలమైన ముద్ర వేసిన ఆయా పార్టీలు ఇప్పుడు వైజాగ్ తమ కార్య స్థానంగా చేసుకోవాలని చూస్తున్నాయి. వైజాగ్ నుంచి ఉత్తరాంధ్ర మొత్తం వ్యాపించాలనేది వాటి వ్యూహంగా స్పష్టం అవుతోంది. ప్రస్తుతం ఏపీలో టిడిపికి అత్యంత బలమైన ప్రాంతం ఏది అంటే అమరావతి అనే చెప్పాలి. 2019 నుంచి 2424 మధ్యలో జరిగిన పరిణామాలు అమరావతి ప్రాంతంలో టిడిపిని బలమైన శక్తిగా మార్చాయి. అక్కడ రైతులు గ్రామస్తులు టిడిపికి పూర్తి పట్టం కట్టారు. దానితో పాటు వైజాగ్‌ను కూడా తమ గుప్పెట్లో పెట్టుకుంటే రాజకీయంగా తిరుగు ఉండదని టిడిపి భావిస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, టిడిపి భావి అధినేత నారా లోకేష్ పదే పదే వైజాగ్ వెళ్లడం పెద్ద కార్యక్రమాలన్నిటికీ వైజాగ్‌ని వేదిక చేసుకోవడం ఆ పార్టీ వ్యూహంపై స్పష్టతనిస్తోంది. అలాగే గూగుల్ టిసిఎస్ లాంటి కార్పొరేట్ కంపెనీలకు వైజాగ్‌ని కేంద్రంగా చేస్తూ ఈ రాష్ట్రంలో మరో సైబరాబాద్‌గా విశాఖకు గుర్తింపు తెచ్చే ప్రయత్నంలో తెలుగుదేశం ఉంది. అమరావతి తోపాటు వైజాగ్‌పై కూడా పూర్తి పట్టు సాధిస్తే భవిష్యత్తులో అడ్డే ఉండదనేది టిడిపి వ్యూహం అంటున్నారు ఎనలిస్ట్ లు రాయలసీమ జిల్లాల్లో బలంగా ఉన్న వైసిపి రాజధాని ప్రాంతంలో మాత్రం బాగా దెబ్బతింది. మూడు రాజధానుల బిల్లు తేవడం, అమరావతి రైతులపై నిర్బంధం వంటివి ఆ ప్రాంత ప్రజలు వైసిపికి దూరం జరిగేలా చేశాయి. ఇప్పటికీ అమరావతిపై పార్టీ స్టాండ్ ఏమిటి అనేది కింది స్థాయి నేతలకూ అర్థం కావడం లేదు. కానీ వైజాగ్‌ను మాత్రం తమ కార్యక్రమాలకు వేదికగా చేసుకోవాలని ఆ పార్టీ తీవ్రంగా ప్రయత్నించింది. తాము అధికారంలో ఉన్న ఐదేళ్లు వైజాగ్ చాలా ప్రాధాన్యత కల్పించింది. ఒకవేళ ఈ ఎన్నికల్లో వైసిపి గెలిచుంటే వైజాగ్‌నే ఏపీకి రాజధానిగా మార్చేసి ఉండేది. ఆ మేరకు ఎన్నికల సమయంలో జగన్ మోహన్ రెడ్డి ఒకటికి రెండుసార్లు ప్రస్తావించారు కూడా.అయితే 2019-24 మధ్య పార్టీ కీలక నేతలు విజయసాయిరెడ్డి, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ లాంటి వాళ్ళ మధ్య కీచులాటలు రియల్ ఎస్టేట్ గొడవలు విశాఖలో పార్టీని దెబ్బతీశాయి. తర్వాత వైవీ సుబ్బారెడ్డిని అక్కడ కీలక నేతగా ఎస్టాబ్లిష్ చేసే ప్రయత్నం చేసినా అప్పటికే ప్రజల్లో వ్యతిరేకత వచ్చేసింది. 24 ఎన్నికల తర్వాత కొంతకాలం సైలెంట్‌గా ఉన్న వైసీపీ ఈమధ్య మళ్లీ దూకుడు పెంచుతోంది. బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్నాథ్ లాంటి మాజీ మంత్రులు విశాఖ నుంచే ప్రస్తుత ప్రభుత్వంపై ఎదురుదాడి మొదలుపెట్టారు. ఎలాగైనా ఉత్తరాంధ్రలో మళ్ళీ బలపడాలనేది వైసీపీ ఆలోచన. రాయలసీమలో తాము బలంగా ఉన్నామని ఉత్తరాంధ్రలో కూడా బలపడితే తమ కొట్టే ఉండదనేది వైసిపి వ్యూహంగా కనిపిస్తోంది అనే విశ్లేషణలు వెలువడుతున్నాయి.జనసేన మొదటి నుంచి వైజాగ్ మీద పూర్తి స్థాయిలో దృష్టి పెట్టింది. గోదావరి జిల్లాలు జనసేనకు అంతకుముందు ప్రజారాజ్యానికి అండగా ఉన్న మాట వాస్తవం. 2019 ఎన్నికల్లో ఆ పార్టీకి వచ్చిన ఒక్క సీటు కూడా తూర్పుగోదావరి జిల్లా నుంచి. అయినప్పటికీ విశాఖపై పవన్ కళ్యాణ్ ప్రత్యేక ప్రేమ చూపిస్తున్నారు. ఆ ఎన్నికల్లో ఆయన భీమవరంతోపాటుగా గాజువాక నుంచి కూడా పోటీ చేశారు. కానీ గెలిస్తే ఆయన అక్కడ స్థానికంగా ఉండరు అనే ప్రచారం ఎక్కువగా జరగడంతో గాజువాకలో ప్రజలు ఓటు వేయలేదు అని జనసేన చెబుతోంది.2019-2024 మధ్య పవన్ కళ్యాణ్ వైజాగ్‌లో ముఖ్యమైన కార్యక్రమాలు చేపట్టే ప్రయత్నం చేశారు. అప్పట్లో నోవాటెల్ ఇన్సిడెంట్ ఆయనకు పెద్ద ప్రచారం కల్పించింది. ఇప్పుడు ఉప ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా ఆయన ఫోకస్ ఎక్కువగా ఉత్తరాంధ్ర మన్యం ప్రాంతాలపైన ఉంది. స్వయంగా అక్కడ పర్యటించడం, రోడ్లు వేయించడం వంటి కార్యక్రమాలతో పాటుగా ఇటీవల "సేన తో సేనాని" కార్యక్రమాన్ని కూడా వైజాగ్ లోనే నిర్వహించారు పవన్ కళ్యాణ్. మెట్రోపాలిటన్ సిటీ అయినందున అన్ని అవకాశాలు ఉన్న విశాఖలో యంగ్ జనరేషన్ ని ఆకట్టుకుంటే జనసేనకు అడ్డే ఉండదనేది ఆయన ఆలోచన. గోదావరి జిల్లాల నుంచి ఉత్తరాంధ్ర వరకు జనసేన ముద్ర బలంగా వేసే వ్యూహంలో పవన్ కళ్యాణ్ ఉన్నట్టు రాజకీయ విశ్లేషకుల అంచనా.ఎలాగైనా ఏపీలో బలపడాలని చూస్తున్న బిజెపికి మిగిలిన ఏకైక మార్గంగా వైజాగ్ కనిపిస్తోంది. అందుకే గతంలో కన్నా లక్ష్మీనారాయణ సోము వీర్రాజు ఇలాంటి వాళ్లకు బీజేపీ అధ్యక్ష పదవి కట్టబెట్టిన కమలం పార్టీ మొన్నటి వరకు ఒకప్పుడు వైజాగ్ ఎంపీగా పని చేసిన పురందేశ్వరి, ప్రస్తుతం వైజాగ్ వాసి మాధవ్‌కు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చింది. వైజాగ్‌లో ఉత్తరాది రాష్ట్రాలకు సంబంధించిన జనాభా ఎక్కువగా ఉండటం వాళ్లలో బిజెపికి పట్టు ఉండడంతో ముందు ఆ ప్రాంతంలో బలపడితే తర్వాత నెమ్మదిగా ఏపీలోని మిగతా ప్రాంతాలకు విస్తరించ వచ్చనేది వారి ఆలోచన.ఉమ్మడి చిత్తూరు మినహా రాయలసీమలో వైసిపి, అమరావతి ప్రాంతంలో టీడీపీ, గోదావరి జిల్లాల్లో జనసేన బలంగా కనిపిస్తున్న ప్రస్తుత తరుణంలో వైజాగ్‌ను ఒక అవకాశంగా బీజేపీ భావిస్తోంది అన్న మాట వినిపిస్తోంది. జీవీఎల్ నరసింహారావు లాంటి బీజేపీ నేతలు కూడా నెమ్మదిగా వైజాగ్‌లో పార్టీని విస్తరించే ప్రయత్నం ఎప్పటి నుంచో చేస్తున్నారు. ఇలా అన్ని పార్టీలూ రాజకీయంగా వైజాగ్‌లో ముద్ర వేసే ప్రయత్నంలో పోటీ పడుతున్నాయి. ఇంతకూ వైజాగ్ సహా ఉత్తరాంధ్ర వాసులు ఏ పార్టీని అక్కున చేర్చుకుంటారో కాలమే తేల్చాలి.

## భారత రక్షణ వ్యవస్థను మరింత పటిష్ఠం చేసే దిశగా

# కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలు

### -గగనతల రక్షణ వ్యవస్థగా పేరుగాంచిన ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ సిస్టమ్ కొనుగోలుకు సిద్ధం

**న్యూ ఢిల్లీ (లక్ష్యం న్యూస్):**
పాక్‌తో ఉద్రిక్తతల వేళ భారత రక్షణ వ్యవస్థను మరింత పటిష్ఠం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగానే ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన గగనతల రక్షణ వ్యవస్థగా పేరుగాంచిన ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ సిస్టమ్ అదనపు యూనిట్స్‌ని రష్యా నుంచి మరిన్ని కొనుగోలు చేసేందుకు సిద్ధమైంది. ఈ విషయమై మాస్కోతో చర్చలు ప్రారంభించింది. ఈ మేరకు రష్యా అధికారులను ఊటంకిస్తూ అక్కడి మీడియా వెల్లడించింది. భారత్ అదనపు ఎస్-400 వ్యవస్థల కొనుగోళ్లకు రష్యా తో చర్చలు జరుపుతున్నట్లు పేర్కొంది.భారత్ ఇప్పటికే ఎస్-400 వ్యవస్థలను ఉపయోగిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే పాకిస్థాన్‌తో ఘర్షణల సమయంలో ఈ ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసింది. పాకిస్థాన్ డ్రోన్లు, మిసైల్స్‌తో దాడికి ప్రయత్నించగా ఎస్-400 సహాయంతో వాటిని భారత్ విజయవంతంగా కూల్చివేసింది. సరిహద్దుల్లో మోహరించిన ఎస్-400 మిస్సైల్ సిస్టమ్ అడ్డుకున్న విషయం తెలిసిందే. ఖచ్చితత్వంతో సరిహద్దు నుంచి వైమానిక ముప్పును ఎదుర్కోవడంలో ఈ వ్యవస్థ సమర్థవంతంగా పని చేసిన నేపథ్యంలో.. భారత్ తన వైమానిక రక్షణ సామర్థ్యాన్ని మరింత విస్తరించేందుకు నిర్ణయం తీసుకుంది.చైనా నుంచి పెరుగుతున్న సైనిక ముప్పును ఎదుర్కొనే లక్ష్యంతో ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ వ్యవస్థలను కొనుగోలు చేసేందుకు రష్యాతో ఇండియా 5 బిలియన్ల డాలర్ల ఒప్పందం కుదుర్చుకున్నది. ఈ ఒప్పందం 2018లో కుదిరింది. ఈ ఒప్పందం కింద మొత్తం ఐదు ఎస్-400 వ్యవస్థలను కొనుగోలు చేయాల్సి ఉండగా, కొన్ని కారణాల వల్ల సరఫరాలో జాప్యం జరిగింది. ఈ నేపథ్యంలో భారత్‌కు ఇవ్వాల్సిన మిగిలిన రెండు యూనిట్లను 2026లోగా అందజేసేందుకు కట్టుబడి ఉన్నామని రష్యా ఇటీవలే ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ సిస్టమ్ అదనపు యూనిట్స్ కోసం రష్యాతో భారత్ చర్చలు ప్రారంభించింది.ఎస్-400 రక్షణ వ్యవస్థ అంటే ఏంటి?ఎస్-400 ట్రయాంఫ్ అనేది భూమిపై నుంచి గగనతలానికి ప్రయోగించే క్షిపణి వ్యవస్థ. దీన్ని ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి కూడా మోహరించవచ్చు. ఆకాశంలో దూసుకొచ్చే శత్రువుల జెట్స్, రాకెట్లను ఇది భూమిపై నుంచే కూల్చివేయగల సామర్థ్యం వీటికి ఉంది. విమానాలు, మానవరహిత వైమానిక విమానాలు, క్రూయిజ్ క్షిపణులను ధ్వంసం చేస్తుంది. ఇది టెర్మినల్ బాలిస్టిక్ క్షిపణి రక్షణ సామర్థ్యాన్ని కూడా కలిగి ఉంటుంది. సోవియట్ యూనియన్ కుప్పకూలిన తక్షణమే వీటిని 1993లో అభివృద్ధి చేయడం ప్రారంభించారు. మిస్సైల్ స్టోరేజ్ కంటైనర్లు, లాంచర్లు, రాడార్లు ఇలా వివిధ రకాల ఆయుధాలతో దీన్ని తయారు చేశారు. 2007వ సంవత్సరంలో ఇది వినియోగంలోకి వచ్చింది. రష్యాకు చెందిన ఈ ఎస్-400 మిస్సైళ్లు.. సర్ఫేస్ టు ఎయిర్ మిస్సైళ్ల రక్షణ వ్యవస్థలో మోస్ట్ అడ్వాన్స్‌డ్ ఆయుధాలుగా పేర్కొంటారు.ఎస్-400 ప్రపంచంలోనే అత్యంత అధునాతనమైన మొబైల్ ఎయిర్



డిఫెన్స్ సిస్టమ్. దీన్ని సులభంగా ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తరలించేందుకు అవకాశం ఉంటుంది. దాన్ని ఓ వాహనంపై అమర్చవచ్చు. ఒకేసారి మల్టిపుల్ టార్గెట్స్‌ని ధ్వంసం చేస్తుంది. ఒకేసారి 36 టార్గెట్‌లను ట్రాక్ చేసే సామర్థ్యం దీనికి ఉంది. అలాగే, 12 టార్గెట్స్‌పై ఒకే సారి దాడి చేస్తుంది. 600 కిలోమీటర్ల దూరం నుంచే ట్రాక్ చేస్తూ.. 400 కిలోమీటర్ల పరిధిలోనే శత్రువుల మిస్సైల్స్‌ను కూల్చే సత్తా వీటి సొంతం. విమానాలు, డ్రోన్లు, క్రూయిజ్ మిసైల్స్, బాలిస్టిక్ మిసైల్స్ ఇలా వేర్వేరు లక్ష్యాలను ఒకేసారి టార్గెట్ చేసి ఛేదిస్తుంది. వీటి రియాక్షన్ టైమ్ చేలా వేగంగా ఉంటుంది. ఎస్-400 యాంటీ మిస్సైల్ డిఫెన్స్ సిస్టమ్‌ను ఫైర్ చేసేందుకు ఐదు నిమిషాల్లోనే రెడీ చేయొచ్చు. ఇందులో 3డీ ఫేజ్‌డ్ అరే రాడార్ ట్రాకింగ్ సిస్టమ్ ఉంటుంది.స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ప్రకారం, 2020-2024 మధ్య కాలంలో భారత్ ఆయుధ దిగుమతుల్లో 36 శాతం వాటా రష్యాదే. బ్రహ్మోస్ క్షిపణులు, సుఖోయ్-30 ఎంకేఐ యుద్ధ విమానాలు, టీ-90 ట్యాంకులు, ఏకే-203 రైఫిళ్ల తయారీ వంటి ఎన్నో కీలక రక్షణ ప్రాజెక్టుల్లో ఇరు దేశాలు దశాబ్దాలుగా కలిసి పనిచేస్తున్నాయి. ఇప్పుడు మరో భారీ డీల్‌కు ఇరు దేశాలు సిద్ధమవడం విశేషం.

## అర్ధ చాతుర్మాస్య దీక్ష విరమణ సందర్భంగా పూర్ణాహుతి



**తెనాలి సెప్టెంబర్07(లక్ష్యం న్యూస్)**
అర్ధ చాతుర్మాస్య దీక్ష విరమణ, అఖండ హనుమాన్ చాలీసా పారాయణం ముగింపు సందర్భంగా ఆదివారం స్థానిక గంగానమ్మపేటలోని ది. కమిషన్ మర్చంట్స్ అసోసియేషన్ హాల్లో పెనుగొండ క్షేత్ర పీఠాధిపతి పూజ శ్రీ ప్రజ్ఞా నంద సరస్వతి (బాలస్వామి) పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శరణాగతి గోష్ఠి పీఠాధిపతి శ్రీ శ్రీ నరేంద్ర స్వామీజీ పాల్గొని చాతుర్మాస్య విశిష్టతను భక్తులకు వివరించారు. ఆత్మీయ అతిథిగా అఖిలభారత ఆర్యవైశ్య కమిటీ అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. బాల స్వామీజీ పూర్ణాహుతి విశిష్టతను తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ నంబూరు వెంకట కృష్ణమూర్తి, కార్యదర్శి రావూరి సుబ్బారావు, సహాయ కార్యదర్శి ముద్దా భక్తుని రమణయ్య, పల్లపోతు మురళీ మనోహర్, వెంకటేశ్వరరావు, గోపు రామకృష్ణ, రాజేశ్వరరావు, లోకనాథ్, సాలి గ్రామ మఠం సభ్యులు, శ్రీ విద్యాపీఠం సభ్యులు, జయలక్ష్మి మిత్ర మండలి సభ్యులు భక్తి గీతాలు ఆలపించారు అమ్మవారిని దర్శించి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

## కవి రహీమ్ సాహెబ్ కు జాషువా పురస్కారం



**పొన్నూరు సెప్టెంబర్ 7 (లక్ష్యం న్యూస్)**
గుంటూరు జిల్లా పొన్నూరు ఆర్టీసీ కండక్టర్ రహీం సాహెబ్ కు జాషువా పురస్కారం లభించడం జరిగింది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో ఐ ఎస్ ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ ఉషోదయ ఫౌండేషన్ వారి జాతీయ కవి సమ్మేళన వేడుకలు 07.09.ఏ1 గ్రేడ్ లైబ్రరీ భీమవరం నందు తెలుగు సాహితీ కవుల మధ్య తెలుగు అక్షర కవితలతో రంగ రంగ వైభవంగా జరిగాయి. కార్యక్రమంలో పొన్నూరు కు చెందిన కవి గాయకుడు షేక్ రహీమ్ సాహెబ్ తన స్వీయ రచన చేసిన " మన కాలపు జాషువా" అనే కవితా గానం తో సాహితీ కవులను అలరింపజేశారువివిధ జిల్లాల నుంచి వచ్చిన కవులు సాహితీవేత్తలు అభినందనలు తెలియజేశారు తదనంతరం జరిగిన కార్యక్రమంలో జాషువా పురస్కారం ప్రధానం చేశారు ఉషోదయ ఫౌండేషన్ సంస్థ సీఈవో యూ వి రత్నం గారి చేతుల మీదుగా శాలువా మెమెంటో సర్టిఫికెట్ అందుకున్నారు ఈ కార్యక్రమంలో కన్వీనర్ ఉషారాణిగారు, వివి సత్యనారాయణ గారు, నారాయణస్వామి గారు పాల్గొన్నారు...


## సీతానగరం పెద్ద ఆంజనేయ స్వామి గుడిలో విశేష రీతిలో పవిత్రోత్సవాలు





**తాడేపల్లి,లక్ష్మణ్ న్యూస్ 07/09/2025**
తాడేపల్లి సీతానగరం పవిత్ర కృష్ణ నది తీరంలో కొలువై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం ఉప ఆలయం అయిన శ్రీమద్ వీరాంజనేయ సమేత కోదండ రామాలయం దేవాలయంలో మంగళవారం నుండి నుండి పవిత్రోత్సవాలు జరుగుతున్నాయి ఈ పవిత్ర ఉత్సవాల మూలంగా దేవస్థానంలో నిత్యం జరుగు ప్రత్యేక పూజలు కంకేర్యాల సేవలను రద్దుచేసి భక్తులకు కేవలం దర్శనం మాత్రం కల్పించడం జరిగింది.పవిత్రోత్సవాలలో భాగంగా నిత్యం దేవస్థానంలో ఉన్న ప్రధానమూర్తులకు అభిషేకాలు హెూమాలు లాంటి క్రతువు వైష్ణవ సంప్రదాయంలో శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం వారి నిర్వహణలో నిర్వహించడం జరిగింది ఈరోజు ఆదివారం పవిత్రోత్సవాలను పూర్ణాహుతితో ముగించడం జరిగింది .ఈ కార్యక్రమానికి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం ఆలయ కార్య నిర్వహణ అధికారి శీనా నాయక్, ఆలయ అధికారులు, అర్చకులు, పెద్ద మొత్తంలో భక్తులు పాల్గొని పూర్ణాహుతితో పవిత్రోత్సవాల మహా కార్యక్రమమును ముగించడం జరిగింది.

## చంద్రగ్రహణం సందర్భంగా దేవాలయాలు మూసివేత..!



చంద్రగ్రహణం పురస్కరించుకొని కోడూరు మండలంలోని పలు దేవాలయాలను అర్చకులు మూసివేశారు. ఉల్లిపాలెం శ్రీమన్నారాయణ స్వామి దేవాలయం,హంసలదీవి వేణు గోపాల స్వామి దేవాలయం,కోడూరు గంగానమ్మ,కనక దుర్గమ్మ, విశ్వనాథ పల్లి అద్దంకి నాంచారమ్మ,అమ్మవారి దేవాలయాలు,కోడూరు సాయి బాబా ఆలయం,వెంకటేశ్వర ఆలయం చంద్రగ్రహణం సందర్భంగా అర్చకులు మూసి వేయడం జరిగింది. మరలా సోమవారం ఉదయం ఆలయ సంప్రోక్షణ అనంతరం దేవాలయాలు తిరిగి తెరుచుకొనున్నాయి.అదేవిధంగా మండలంలోని పలు దేవాలయాలను కూడా మూసివేశారు.

## అమెరికా భారత్ పై 50 శాతం సుంకాల పెంపును వ్యతిరేకిస్తూ రాజధానిలోని నిడమర్రు లో నిరసన తెలుపుతున్న సిపిఎం రాజధాని నేతలు

**- నిరసనలో పాల్గొని మాట్లాడుతున్న సిపిఎం గుంటూరు జిల్లా నాయకులు ఎం రవి**




**మంగళగిరి సెప్టెంబర్ 07**

**( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
భారత పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రతీకార శుంకాలను 50 శాతం పెంచడాన్ని వ్యతిరేకించండి సిపిఎం రాజధాని డివిజన్ నాయకులు ఎం భాగ్యరాజ్ అధ్యక్షతన నిడమర్రు లో జరిగిన నిరసన కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఎం రవి మాట్లాడుతూ, రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తున్నారని నెపంతో భారత్ మీద ప్రతీకార శుంకాలు 50% విధించామని ట్రంప్ చెప్పడాన్ని దేశభక్తి యుత భారత ప్రజలందరూ వ్యతిరేకించాలని అన్నారుదీనివలన భారత్ నుండి ఎగుమతి చేసే ఉత్పత్తుల ధరలు ఘోరంగా పడిపోయాయని అన్నారుభారత్ పై ఇంకా పూర్తిస్థాయిలో ఆంక్షలు మోత మోగించలేదని అవి సెకండరీ సుంకాలు మాత్రమేనని ఇంకా రెండు, మూడు విడతల అదనపు సుంకాలు విధిస్తామని ట్రంపు చేస్తున్న బెదిరింపుల పై భారత ప్రధాని మోడీ నోరు విప్పి మాట్లాడాలని అన్నారు ప్రతీకార సుంకాల పేరుతో ట్రంప్ భారత ఆర్థిక ప్రయోజనాలకు ఆటంకం కలిగిస్తున్న ప్రధాని మోడీ నోరు మెదపడం లేదని అన్నారు ప్రపంచ దేశాల నుతన గుప్పిట్లో పెట్టుకునేందుకు ట్రంప్ ఆర్థిక ఒత్తిడిని ఒక సాధనంగా ఉపయోగిస్తున్నాడని అన్నారు అభివృద్ధి చెందుతున్న దేశాలపై పెత్తనం చేలాయించాల నే ధోరణితో ట్రంప్ వ్యవహరిస్తున్నాడని, యూరోపియన్ దేశాలు కూడా భారత పై ఆంక్షలు విధించాలని వారిపై ఒత్తిడి చేస్తున్నాడని అన్నారు ఇప్పటికే ట్రంప్ భారత్ పై అదనపు సుంకాలు విధించడం వలన అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్లో రూపాయి విలువ పడి పోయిందని అన్నారు రూపాయి విలువ పతనం వల్ల మన దేశానికి దిగుమతి ఉత్పత్తులు భారంగా మారనున్నాయని అన్నారు చమురు ధరలు బొగ్గుమంటాయని, వీటితోపాటు నిత్యవసర వస్తువులు ధరలు కూడా పెరుగుతాయని అన్నారు అమెరికా భారత ఆర్థిక ప్రయోజనాలకు తీవ్రమైన నష్టం కలిగించే చర్యలను ఇప్పటికైనా మానుకోవాలని ,పెంచిన ప్రతీకార శు ంకాలను ఉపసంహరించుకోవాలని రవి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం రాజధాని డివిజన్ నాయకులు గైరబోయిన నాగేశ్వరరావు కట్టే పోగు నాగేశ్వరరావు కైలా స్టాలిన్ కట్టె పోగు బుల్లెబ్బాయి మంచికలపూడి కోటేశ్వరరావు కుంపటి వీరయ్య తదితరులు పాల్గొన్నారు

## పేదల సంపూర్ణ ఆరోగ్యమే

# కూటమి లక్ష్యం ఎమ్మెల్యే జూలకంటి



**వెల్దుర్తి : సెప్టెంబర్ 07 ఆదివారం ( లక్ష్యం న్యూస్ )**

పేదల సంపూర్ణ ఆరోగ్యమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వెల్దుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 87 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా రూ. 81 లక్షల, 97 వేలు విలువ చేసే నగదు చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అత్యవసర పరిస్థితి, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిది సంజీవినిల మారిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# పేదల వాడల్లో అభివృద్ధి పరుగులు

- కబ్జాకోరులపై ఉక్కుపాదం ఆక్రమణలపై సమగ్ర విచారణకు ఆదేశం.
- ఎమ్మెల్యే జూలకంటి

**వెల్దుర్తి : సెప్టెంబర్ 07**

**ఆదివారం ( లక్ష్యం న్యూస్ )**



మాచర్ల నియోజకవర్గంలోని పేదల వాడల్లో అభివృద్ధిని పరుగులు పెట్టించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం వెల్దుర్తి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్ద ఎత్తున నిధులు కేటాంచి, అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వివరించారు. మాచర్ల మున్సిపాలిటీ సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంలో భాగంగా ముందస్తుగా రూ.5 కోట్ల నిధులతో రోడ్ల ఆధునీకరిస్తున్నట్లు చెప్పారు. అలానే వచ్చే అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తరువాత మాచర్ల మండలం, మేకలగొంది వద్ద జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా రూ.1200 కోట్లతో నూతనంగా నిర్మించనున్న వాటర్ గ్రిడ్ శంకుస్థాపన మహోత్సవం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదిగా నిర్వహించి, పనులు ప్రారంభిస్తామని ఆయన వెల్లడించారు. విజయపురిసౌత్ లో దాదాపు రూ. 5 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నట్లు వెల్లడించారు.

**కబ్జాకోరులపై ఉక్కుపాదం..!**

దేవాలయ భూములను అక్రమించుకొని, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. గడిచిన 15 సంవత్సరాలుగా నియోజకవర్గ పరిధిలో వందల ఎకరాల దేవాదాయ శాఖ భూములు కబ్జాలకు గురైయ్యాయని, కబ్జాకోరులపై ల్యాండ్ గ్రాబింగ్ ప్రోహిబిషన్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి, కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. గతంలో జరిగిన అనేక భూకబ్జాలపై సమగ్ర విచారణ జరిపి,బాధితులకు తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మాచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ మధు, పార్టీ సీనియర్ నాయకులు కజ్జం సైదయ్య, మద్దిగపు చిన వెంకటరామిరెడ్డి, పాలువాయి గ్రామ సర్పంచ్ హనిమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతు పోరుబాటను

# విజయవంతం చేయాలి



విలేకరు సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

**వేమూరు సెప్టెంబర్ 7( బాపట్ల జిల్లా) లక్ష్యం న్యూస్:**

రైతు సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 9వ తేదీన రేపల్లె రెవిన్యూ డివిజన్ కార్యాలయం వద్ద చేపట్టనున్న రైతు పోరుబాట కార్యక్రమంలో రైతులు వైసీపీ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని వేముల మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాది సుబ్బారావు విజ్ఞప్తి చేశారు ఆదివారం వేమూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతు సమస్యలపై మొద్దునిద్రపోతుంది అని, అన్నదాతలపట్ల నిర్లక్ష్యంతో ఉన్న ఈ ప్రభుత్వం కళ్లు తెరిపించేందుకు ఈనెల 9న ఆర్డీవో కార్యాలయం లో వినతి పత్రం అందజేస్తామని తెలిపారు.యూరియా అడిగితే రైతులను జైల్లో పెడతా మంటూ ముఖ్యమంత్రి అనడం సిగ్గు చేటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు అండగా నిలవాల్సింది పోయి వారినే జైల్లో పెడతా మంటూ బెదిరించడం ఏమిటని ప్రశ్నించారు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు గోపాలం రాము మాట్లాడుతూ యూరియా కోసం రోడ్లపై పడిగాపులు కాస్తున్న రైతులను కించపరుస్తూ విమర్శించడం కూటమి ప్రభుత్వం కుట్ర రాజకీయాలకు నిదర్శనమని అన్నారు, ఈ పోరాటంతో ప్రభుత్వం స్పందించి రైతాంగ డిమాండ్లపై దిగిరావాలన్నారు . యూరియా బ్లాక్ మార్కెటింగ్ ను అరికట్టి ఎమ్మార్పీకే రైతులందరికీ సక్రమంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు,రైతులకు యూరియాను ప్రాథమిక వ్యవసాయ కేంద్రాల ద్వారా గాని, రైతు భరోసా కేంద్రాల ద్వారా గాని అందజేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగాఇన్పుట్ సబ్సిడీ,క్రాప్ ఇన్సూరెన్స్ చెల్లించాలి, రైతులు పండించే అన్ని పంటలకు మద్దతు ధర చెల్లించాలని యూరియాను కృత్రిమ కొరత సృష్టించి, బ్లాక్ మార్కెట్ దందాతో కూటమి నేతలు డబ్బులు దండుకుంటున్నారని విమర్శించారు, రైతులకు న్యాయం జరిగే వరకు వైఎస్సార్సీపీ పోరాడుతుందని గుర్తు చేశారు, సమావేశంలో మాజీ ఎంపీపీ బొలిశెట్టి ప్రభాకర్ రావు, పార్టీ నాయకులు దున్న మీరేస్ బాబు, జిగిని బాబు, శ్యాం ప్రసాద్, గోపి తదితరులు ఉన్నారు.

## పద్మశాలి ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం




**తెనాలి సెప్టెంబర్07(లక్ష్యం న్యూస్)**

తెనాలి పద్మశాలి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక రామలింగేశ్వరపేటలోని రాష్ట్ర కార్యాలయం నందు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన వారికి అభినందన సత్కార కార్యక్రమము పద్మశాలి ఉద్యోగుల సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు జివి రామకృష్ణ, తెనాలి శాఖ ప్రధాన కార్యదర్శి గొట్టుముక్కల సుబ్బారావు, కోశాధికారి తిరువీధుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ లు పొందిన ప్రధానోపాధ్యాయులుమాచర్ల నాగేశ్వరరావు,ఉపాధ్యాయులు ఆకురాతి హరివరప్రసాద్, దివి ఉమాదేవి,మాచర్ల లీలా శ్రీనివాసమూర్తి, ఆరికాటి బాలసుబ్రమణ్యంలకు అభినందన సత్కారం నిర్వహించారు.ఈసందర్భంగా పద్మశాలి ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు జి.వి.రామకృష్ణ మాట్లాడుతూ ఎంతో నైపుణ్యముతో విద్యార్థులకు విద్యాబోధన చేయడం, సమర్థవంతంగా విధులు నిర్వహించి అధికారుల, ఉద్యోగ, ఉపాధ్యాయుల, తల్లి తండ్రుల మన్ననలు పొందడం మన పద్మశాలి సామాజిక వర్గానికి ఎంతో పేరు ప్రఖ్యాతులు గడించడం గర్వముగా ఉందన్నారు. ఈ కార్యక్రమములో కటకం వెంకటప్రసాద్,తెనాలి శాఖ ఉపాధ్యక్షులు అందె బాలచంద్రమౌళి, కందుల శ్రీనివాసరావు, కౌతరపు శ్రీనివాసరావు, తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# జనసేనలో కుంపట్లు

**ఒంగోలు,(లక్ష్యం న్యూస్):**

ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ? ఒడా ఛైర్మన్‌గా ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షుడు షేక్ రియాజ్ నియమితులయ్యారు. పదవీ స్వీకార కార్యక్రమాన్ని కూడా మాంఛి? అట్టహాసంగా నిర్వహించారు. పార్టీకి చెందిన కీలక నేతలు, టీడీపీ మంత్రులు, ఇతర ముఖ్య నేతలంతా అటెండయ్యారు. అయితే ఏంటంట? అదంతా రొటీనే కదా? ఇప్పుడు కొత్తగా చెప్పొచ్చేది ఏంటంటారా? జస్ట్ వెయిట్. అసలు ట్విస్ట్ అక్కడే ఉంది. ఒడా ఛైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అంతా హాజరయ్యారుగానీ? అదే?. జనసేనలో ఉన్న కీలక నాయకుడు, ఒంగోలు నియోజకవర్గానికే చెందిన మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డికి కనీసం కాకితో కూడా కబురు పెట్టలేదన్న వ్యవహారం పొలిటికల్‌గా కలకలం రేపుతోంది. అంతేకాక రియాజ్‌కు శుభాకాంక్షలు చెబుతూ పెట్టిన ఫ్లెక్సీల్లో కూడా ఎక్కడా బాలినేని ఫోటో కనీసం చిన్నదిగా కూడా వేయకపోవడం చర్చనీయాంశం అయ్యింది. దీని మీద బాలినేని వర్గం తీవ్ర స్థాయిలో ఫైర్ అవుతోందట. వైఎస్ కుటుంబ బంధువైన బాలినేని.. 2019 జగన్ తొలి కేబినెట్‌లో మంత్రిగా పని చేశారు. రెండున్నరేళ్ల తర్వాత పునర్వ్యవస్థీకరణలో బాలినేనిని తప్పించారు జగన్. గత ఎన్నికల్లో ఒంగోలు నుంచి మరోసారి పోటీ చేసి ఓడిపోయారాయన. అటు నియోజకవర్గంలో పుష్కర కాలంగా బాలినేని, టీడీపీ నేత దామచర్ల జనార్ధన్ మధ్య రాజకీయ వైరం కొనసాగుతోంది.నాలుగుసార్లు ఇద్దరూ ముఖాముఖి తలపడగా చెరో రెండుసార్లు గెలిచారు. అయితే? 2024 ఎన్నికల తర్వాత మారిన రాజకీయ పరిణామాలతో వైసీపీని వదిలి జనసేనలో చేరారు బాలినేని శ్రీనివాసరెడ్డి. ఒకే కూటమిలో ఉన్నా? బాలినేని, దామచర్ల మధ్య వైరం ఏ మాత్రం తగ్గలేదు. మాజీమంత్రి జనసేనలో చేరే సందర్భంలో




కూడా తీవ్రంగా వ్యతిరేకించారు సిట్టింగ్ ఎమ్మెల్యే దామచర్ల. ఆ టైంలో ఫ్లెక్సీల చించివేతలు కూడా జరిగాయి. కూటమి అన్నాక కొన్ని సర్దుబాట్లు తప్పనిసరని స్వయంగా పవన్ కళ్యాణ్ ఇదే జిల్లాలో చెప్పాక కూడా మాజీ మంత్రి అనుచరులు పెట్టిన హరిహరవీరమల్లు సినిమా ఫ్లెక్సీలను తొలగించటం హాట్ టాపిక్ అయింది. ఈ పరిణామ క్రమంలో తాజాగా ఒడా ఛైర్మన్ పదవీ ప్రమాణ కార్యక్రమం గ్యాప్‌ను మరింత పెంచిందని అంటున్నారు పొలిటికల్ పండిట్స్. అధికారిక కార్యక్రమం, పైగా సొంత పార్టీ నాయకుడు ఛార్జ్ తీసుకుంటున్న సందర్భం.అయినా సరే? మాజీ మంత్రికి ఆహ్వానం పంపకపోవడం గురించి గట్టిగానే మాట్లాడుకుంటున్నారు ఒంగోలు పొలిటికల్ సర్కిల్స్‌లో. ఇన్నాళ్ళు టీడీపీ వర్సెస్ జనసేన అన్నట్టుగా ఉన్న వార్? ఇప్పుడు జనసేన వర్సెస్ జనసేనగా మారిపోయిందని అంటున్నారు. ఒకటి ఒంగోలు టీడీపీ ఎమ్మెల్యేతో కలిసుండే జనసేన గ్రూప్‌కాగా? రెండోది బాలినేని శ్రీనివాసరెడ్డి గ్రూప్‌గా విడిపోయినట్టు కనిపిస్తోందని అంటున్నారు పరిశీలకులు. టీడీపీ ఎమ్మెల్యే దామచర్ల కృషివల్లే తనకు ఒడా ఛైర్మన్ పదవి వచ్చిందని భావిస్తున్న జనసేన జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్ ఆహ్వానాలను కూడా ఆయన చెప్పినట్టే పంపారట. అందుకే సొంత పార్టీ నేత అయినా? బాలినేనికి కనీస పిలుపులు లేకపోగా?ఫ్లెక్సీల్లో ఎక్కడా ఆయన ఫోటో సైతం కనిపించలేదంటున్నారు. అలాగే బాలినేనితో కలివిడిగా ఉంటున్న జనసేన ఏకైక కార్పొరేటర్ ములగా రమేష్, ఆ పార్టీ మహిళా నేత రాయపాటి అరుణకు కూడా ఆహ్వానాలు వెళ్లలేదట. ఒంగోలులో భారీ కార్యక్రమాన్ని నిర్వహించినా? జనసేనలో ఓ వర్గం అంటూ తమను పక్కన పెట్టడంపై వాళు ు కూడా గట్టిగానే ఫైర్ అవుతున్నట్టు తెలిసింది.మరోవైపు అదేసభలో మాట్లాడిన టీడీపీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ బాలినేనిని మరోసారి టార్గెట్ చేసి మాట్లాడటం కూడా వివాదాస్పదం అవుతోంది. ఎన్నికల తర్వాత జనసేనలోకి వచ్చిన వారికి అంత ప్రాధాన్యత ఇవ్వల్సిన అవసరం లేదన్నట్లుగా మాట్లాడారు దామచర్ల. వేరే పార్టీ నుంచి వచ్చిన వ్యక్తులు కుల రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని మాట్లాడటంపై కూడా చర్చించుకుంటున్నారట ఒంగోలులో. ఈ క్రమంలో? ఒంగోలు పరిణామాలను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లాలని భావిస్తున్నారట జనసేన నేతలు. ఇది పార్టీలో కూడా వర్గపోరుకు దారి తీస్తుందని, తీవ్రంగా డ్యామేజ్ జరుగుతుందని భావిస్తోంది ఒంగోలు జనసేనలోని ఓ వర్గం. అటు బాలినేని కూడా సెప్టెంబర్ మొదటి వారంలో పవన్ కళ్యాణ్ తో పాటు సీఎం చంద్రబాబును కూడా కలిసే అవకాశం ఉందంటున్నారట. మొత్తంగా దీన్ని చూస్తుంటే ఒంగోలు కూటమిలో రచ్చ రంబోలా అయ్యేట్టే ఉందంటున్నారు పరిశీలకులు.

# కలిసిరాని కాలం...



**విశాఖపట్టణం,(లక్ష్యం న్యూస్):**

తెలుగుదేశం పార్టీలో ఓ వెలుగు వెలిగిన ఉత్తరాంధ్ర నేత. ఐదు సార్లు ఎమ్మెల్యే, రెండు సార్లు మంత్రి, ఒక విడత ఎంపీ. మూడు దశాబ్దాల రాజకీయ జీవితంలో ఓటమి అంటే ఎరుగని గంటా?.ఎలక్షన్ వ్యూహాలు డిఫరెంట్ గా వుంటాయి. గెలిచిన చోట తిరిగి పోటీ చేయకపోవడం ఆయన ఆనవాయితీ. అయితే అందుకు భిన్నంగా 2024లో భీమిలి నుంచి రెండోసారి పోటీ చేసి రాష్ట్రంలోనే సెకండ్ హయ్యస్ట్ మెజారిటీతో గెలిచారు గంటా. ఆ జోష్‌లో మరోసారి మంత్రి పదవి ఆశించారాయన. కానీ వివిధ సమీకరణల కారణంగా? ఆ ఛాన్స్ దక్కలేదు. పైగా.. పేరుకి అధికారపార్టీలోనే వున్నా ఒంటరిగా మిగిలిపోయారా??. అనే స్థాయికి చేరుకున్నాయి పరిణామాలు. అందుకు కారణం మాత్రం గంటా శ్రీనివాస్ స్వయంకృతమేనన్నది ఆయన ప్రత్యర్థుల మాట.టీడీపీ అధిష్టానం ఆయనకు నో కాన్ఫిడెన్స్ బోర్డు పెట్టేసిందని, ఇప్పట్లో దాన్ని మార్చే పరిస్థితులు కూడా కనిపించడం లేదని చెప్పుకుంటున్నారు. అందుకు తగ్గ ట్టుగానే సీనియర్ ఎమ్మెల్యేలు ఈ మాజీ మంత్రితో మర్యాద పూర్వక కలయికలు తప్ప కీలక వ్యవహారాల్లో ప్రాధాన్యత ఇవ్వడం లేదన్న ప్రచారం జరుగుతోంది. విశాఖ ఎంపీ శ్రీభరత్, గంటా మధ్య దూరం బహిరంగ రహస్యం. ఇటీవల భీమిలి నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా ఇద్దరు కార్పొరేటర్స్ గళం విప్పితే?. మందలించాల్సిన జిల్లా నాయకత్వం దానికి విస్తృతమైన ప్రచారం కల్పించడంతో పాటు హైకమాండ్ వరకు మోసిందట. అంతకు ముందు విశాఖకు విమాన సర్వీసులు నడపడంపై గంటా చేసిన సోషల్ మీడియా పోస్ట్ పార్టీలో తీవ్ర చర్చకు కారణం అయింది. విశాఖ నుంచి విజయవాడకు విమాన సర్వీసులు కుదించడంపై స్పందిస్తూ? ఆంధ్రా టూ ఆంధ్రా వయా తెలంగాణ అనే పోస్టింగ్ మీద హైకమాండ్ అసహనం ప్రదర్శించినట్టు ప్రచారం జరిగింది. ఇలాంటివన్నీ కలిపి పార్టీ పెద్దలతో గంటాకు గ్యాప్ పెరిగినట్టు చెప్పుకుంటున్నారు. అయితే? ఇదంతా ఇప్పటికిప్పుడు వచ్చింది కాదని, బ్యాక్‌గ్రౌండ్ కూడా గట్టిగానే ఉందంటున్నారు. 2014-19 మధ్య చంద్రబాబు కేబినెట్లో విద్యాశాఖా మంత్రిగా పనిచేశారు గంటా. అప్పట్లో పార్టీ సీనియర్ నేత, ప్రస్తుత స్పీకర్ అయ్యన్నపాత్రుడుతో వర్గ పోరు నడిచింది.ఒకరు చేరదీసిన వాళ్ళని మరొకరు దగ్గరకు రానిచ్చేవారు కాదు. ఈ క్రమంలో విశాఖ భూకుంభ కోణం సహా అనేక అంశాలపై అయ్యన్న, గంటాల మధ్య వార్ పీక్స్ లో నడిచింది. అధినాయకత్వంతో విభేదించడం, అలకపూనడం వంటి చర్యలు గంటా మీద చంద్రబాబుకు ఒక అభిప్రాయం ఏర్పడటానికి కారణం అయ్యాయంటున్నారు. ఇక 2019లో టీడీపీ ఓడిపోయినా? విశాఖ జిల్లాలో మాత్రం నాలుగు సీట్లు గెలుచుకుంది. వీటిలో గంటా విజయం సాధించిన విశాఖ నార్త్ ఒకటి. అప్పట్లో ఎమ్మెల్యేగా గంటా శ్రీనివాస్ టీడీపీని లైట్ తీసుకున్నారన్న అభిప్రాయం బలంగా ఉంది పెద్దల్లో. అందుకు తగ్గట్టే? అధినేత కార్యక్రమాలకు దూరంగా ఉండేవారాయన. హైకమాండ్ ఫోన్లకు అందుబాటులో లేకపోవడం, నియోజకవర్గ బాధ్యతలు ఇన్చార్జ్ చేతుల్లో పెట్టేయడం వంటివి టీడీపీ పెద్దల దృష్టిలో ఆయన పలుచన కావడానికి కారణం అయ్యాయి. అదే సమయంలో గంటా వైసీపీకి దగ్గరవుతున్నారని, ముహూర్తం కూడా పెట్టేసుకున్నారంటూ అప్పట్లో ఒకటికి రెండు సార్లు ప్రచారం జరిగింది. ఆ లీకులను గంటా ఎంజాయ్ చేశారే తప్ప ఖండించకపోవడాన్ని పార్టీ జీర్ణించుకోలేకపోయింది. దాంతో పాటు రుషికొండ వివాదంపై స్పందన.. ఇలా ఒకటి కాదు, రెండు కాదు?చాలా వ్యవహారాల్లో ప్రతికూల వాతావరణం ఏర్పడింది ఆయనకు. దీంతో పొలిటికల్ ప్లాన్స్ వేయడంలో దిట్ట అయిన గంటా? ఇప్పుడు స్టైల్ మార్చారట. తొందరగానే తత్వాన్ని గ్రహించి?. ఈ పరిస్థితుల్లో చంద్రబాబు, లోకేష్‌ను ప్రసన్నం చేసుకోవడం తప్ప మరో ప్రత్యామ్నాయం లేదని డిసైడై పద్ధతి మార్చుకున్నట్టు కనిపిస్తోంది. గతంలో పార్టీ పెద్దలు జిల్లాకు వచ్చినప్పటికీ అంటీముట్టనట్టుగా వుండే పరిస్థితి నుంచి బయటపడి? ఇప్పుడు ఎదురెళ్ళి స్వాగతం పలికే వరకు వచ్చిందట వ్యవహారం. ఇటీవల లోకేష్ తరచూ విశాఖ వస్తున్నారు. మిగిలిన ఎమ్మెల్యేలు వెళ్ళడం, ఆహ్వానించడం రొటీన్ కానీ? గంటా శ్రీనివాస్ గతానికి భిన్నంగా ఎయిర్ పోర్టుకు వెళ్ళి వినమ్రంగా స్వాగతించడం చూసి?.ఇదేదో కొత్తగా వుందే అని గుసగుసలాడేసుకుంటున్నారు పొలిటికల్ సర్కిల్స్‌లో. ఆ మధ్య బహిరంగ వేదికపై చంద్రబాబును ఓ రేజ్‌లో ఆకాశానికెత్తేశారు గంటా. ఇప్పుడు లోకేష్‌ను ప్రసన్నం చేసుకునేందుకు డబుల్ ట్రయల్స్‌లో ఉన్నారాయన.తాజాగా రెండు రోజుల పర్యటన కోసం విశాఖకు వచ్చిన విద్యాశాఖ మంత్రితో కలిసి ఒకే డయాస్ పంచుకోవడం, భీమిలి నియోజకవర్గం స్కూల్స్‌లో ఏఐ ల్యాబ్స్‌ను ప్రారంభించడం కొంత సానుకూలతగా భావిస్తున్నారు. ఇది ప్రభుత్వ పరంగా జరిగిన కార్యక్రమమే అయినప్పటికీ? లోకేష్‌తో గంటాకు గ్యాప్ తగ్గిందా?.? అన్న భావన కలిగించడానికి ఉపయోగపడుతుందని భావిస్తున్నాయి టీడీపీ వర్గాలు. రాజకీయంగా వచ్చే ఎన్నికల నాటికి పరిస్థితులను ఇప్పుడే అంచనా వేయడం కష్టం. ఏదేమైనా? ఆయనలో వచ్చిన ఈ

# మరింత చౌకగా పెట్రోల్...



**మాస్కో,(లక్ష్యం న్యూస్):**

అట్లాంటిక్ బేసిన్ నుంచి తీసే.. బ్రెంట్ చమురుతో పోలిస్తే దాదాపు 5 డాలర్లు చౌకగా రష్యా చమురు అమ్ముతోంది. దీంతో.. ట్రంప్ బెదిరింపులను పట్టించుకోకుండా.. మనదేశం రష్యా నుంచి చమురు కొనుగోళ్లను కొనసాగిస్తోంది. 2019-2020 ఆర్థిక సంవత్సరంలో భారత్ ముడిచమురు దిగుమతుల్లో రష్యా వాటా కేవలం 1.7 శాతం ఉండగా.. 2024-25 సంవత్సరంలో ఏకంగా 35.1శాతానికి ఎగబాకింది. పరిమాణం పరంగా చూస్తే.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత్ 245 మిలియన్ మెట్రిక్ టన్నుల(ఎంఎంటీ) ముడిచమురును దిగుమతి చేసుకోగా.. ఇందు లో 88 ఎంఎంటీ ముడిచమురు ఒక్క రష్యా నుంచే రావడం గమనార్హం. అమెరికా ఒత్తిళ్ల మధ్య కూడా భారత్‌కు రష్యానే అతిపెద్ద చమురు సరఫరాదారుగా నిలిచింది. జులైలో దాదాపు 32 వేల కోట్ల మేర విలువైన చమురును భారత్ రష్యా నుంచి కొనుగోలు చేసింది. ఇంధన అవసరాల కోసం భారత్ 85 శాతం మేర దిగుమతులపై ఆధారపడాల్సి వస్తోంది. ఇరాక్, సౌదీ అరేబియా, యూఏఈ సహా దాదాపు 40 దేశాల నుంచి ముడిచమురును సమకూర్చుకుంటోంది. గయానా, బ్రెజిల్, కెనడా వంటి దేశాలు కొత్తగా చేరడంతో భారత్ ఇంధన భద్రత మరింత మెరుగుపడింది. రష్యా ఆయిల్ లేకున్నా భారత్ ఇతర దేశాలతో ఉన్న సంబంధాలతో తన డిమాండ్‌కు సరిపడా ముడిచమురును సమకూర్చుకునే అవకాశం ఉంటుంది. కానీ అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు పెరిగితే దేశ దిగుమతుల వ్యయాలు పెరగడానికి ఆస్కారం ఉంటుంది.కానీ, ట్రంప్ సుంకాలతో.. ఈ సెప్టెంబర్ నుంచి రష్యా నుంచి మరింత చమురు దిగుమతి చేసుకోవాలని, భారత్ భావిస్తోంది. సుమారు మూడు లక్షల బ్యారెల్స్ చమురును రష్యా నుంచి అదనంగా కొనుగోలు చేయాలని భారత్ ప్రణాళిక సిద్ధం చేసుకుంది. అంతేకాక, రష్యా ఒక బ్యారెల్‌పై 2 నుంచి 3 డాలర్ల డిస్కౌంట్ కూడా ఇవ్వటంతో.. భారత్‌కు ఈ కొనుగోళ్లు మరింత లాభదాయకంగా మారనున్నాయి.

## అమరావతిలో జోరుగా

# రాజధాని పనులు !



**విజయవాడ,(లక్ష్యం న్యూస్):**
జగన్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో అమరావతి రాజధాని ప్రాంతం బాగా దెబ్బతిన్నదని బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ విమర్శించారు. కూటమి ప్రభుత్వం రాకతో అమరావతి రాజధాని ప్రాంతం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతోందని ఉద్ఘాటించారు. అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం అభివృద్ధి చెందుతుందని నొక్కిచెప్పారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమరావతిలో వేగంగా నిర్మాణాలు జరుగుతున్నాయని వివరించారు. త్వరలోనే ఏపీ అన్ని విధాలా అభివృద్ధి చెందడం అందరూ చూస్తారని చెప్పుకొచ్చారు. ప్రజలు కూడా ఆలోచనలు చేయాలని సూచించారు. అరాచక పాలన కావాలా, అభివృద్ధి పాలన కావాలా అనే చర్చ పెట్టాలని కోరారు. ఎవరి హయాంలో ఈ దేశానికి, రాష్ట్రానికి మంచి జరిగిందో మీరే ఆలోచించాలని సూచించారు. ఆత్మ నిర్భర్ భారత్ కోసం అందరం కలిసి అడుగులు వేద్దామని పేర్కొన్నారు పీవీఎన్ మాధవ్. శుక్రవారం కృష్ణలంక సత్యంగారి హోటల్ సెంటర్‌లో చాయ్ పే చర్చ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాధవ్ పాల్గొన్నారు. స్థానికంగా ఉన్న పలు సమస్యలను మాధవ్ దృష్టికి ప్రజలు తీసుకువచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పని తీరుపై తమ అభిప్రాయాలను ప్రజలు తెలిపారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడారు. అనేక ఆలోచనలు, చర్చల ద్వారా ఎలాంటి సమస్యకు అయినా పరిష్కారం దొరుకుతుందన్నారు. ప్రజల నాడీ, వారి సమస్యలను తెలుసుకునేందుకు తాము చాయ్ పే చర్చ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటు-న్నామని పేర్కొన్నారు పీవీఎన్ మాధవ్. ఆయా ప్రాంతాల్లో ఉన్న సమస్యలు, అక్కడి విశిష్టతను గుర్తించి వాటిని కాపాడేందుకు చర్యలు తీసుకుంటాం. టీ-తాగుతూ... ప్రజల ఆలోచనలు, కూటమి ప్రభుత్వం ఏం చేస్తే బాగుంటుందనే అభిప్రాయాలను తెలుసుకుంటు-న్నాం. భవిష్యత్తులో కూటమి ప్రభుత్వం ఎలాంటి కార్యక్రమాలు చేస్తే ప్రజలకు మంచి జరుగుతుందో కూడా చెబితే సూచనలు స్వీకరిస్తాం. ప్రజలను నేరుగా కలిసి వారి అభిప్రాయాలను, వారి ఆలోచనలు, సూచనలు తెలుసుకోవడం ద్వారా ఆ ప్రాంతానికి, రాష్ట్రానికి ఇంకా మంచి చేసే అవకాశం ఉంటుంది. జీఎస్టీ పన్నులు తగ్గించి పేద, మధ్య తరగతి ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఉపశమనం కలిగించారు. నిత్యావసర వస్తువుల ధరలు బాగా తగ్గడం ద్వారా ప్రజలకు కొనుగోలు శక్తి పెరుగుతుంది. సిగరేట్, గుట్కా వంటి మత్తుపదార్థాలకు, లగ్జరీ కార్లకు మాత్రం నలభై శాతం పన్ను పెంచారు. ప్రధాని మోదీ ప్రజల మనిషి... ప్రజల మేలు కోసం ఎప్పుడూ ఆలోచనలు చేస్తారు. గత ఏడాది ఏపీకి పది లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. జాతీయ రహదారుల కనెక్టివిటి, రైలు మార్గాల పెంపుతో ప్రజలకు ఉపయోగకరంగా ఉంటు-ంది. విజయవాడ, గుంటూరు, తెనాలి, అమరావతిలను కలుపుతూ ఓఆర్ఆర్ నిర్మాణం జరుగుతోంది. అన్ని రకాల పరిశ్రమలు ఏపీలో ఏర్పాటు- అవుతున్నాయి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగడం ద్వారా ప్రజల ఆదాయ వనరులు పెరుగుతున్నాయి. 75 వసంతాల స్వాతంత్ర్య కాలంలో ఎంతో పురోగతి సాధించాం. వచ్చే పాతికేళ్లల్లో ప్రపంచంలో మన భారతదేశం మొదటి స్థానంలో ఉండాలనేది మన లక్ష్యం. మన ప్రాంతాల్లో తయారయ్యే ఉత్పత్తులను కొనుగోలు చేయాలి. మళ్లీ దేశ వ్యాప్తంగా స్వదేశీ ఉద్యమం ప్రారంభం కావాలని పీవీఎన్ మాధవ్ సూచించారు.

# కొత్త పాలసీలు అక్కరకు వచ్చేనా?

**విజయవాడ, (లక్ష్యం న్యూస్):**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో పెట్టుబడుల కోసం అనేక ప్రయత్నాలు చేస్తుంది. ఉపాధి అవకాశాలు పెంచడమే కాకుండా, నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపాలన్న ఉద్దేశ్యంతో పరిశ్రమలకు బంపర్ ఆఫర్ ఇస్తుంది. పారిశ్రామికాభివృద్ధి కోసం విన్నూత్న నిర్ణయాలను తీసుకుంటుంది. ప్రపంచ ప్రఖ్యాత ఐటీ కంపెనీలను రాష్ట్రానికి తీసుకు వచ్చేందుకు భూములకు తక్కువ ధరకు ఇచ్చేందుకు కూడా సిద్ధపడింది. దీని వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తే తలసరి ఆదాయం పెరిగే అవకాశముందని అంచనా వేసి సరికొత్త విధానాన్ని ప్రకటించింది. ఈ విధానం కింద ఎకరా భూమిని కేవలం 99 పైసల నామమాత్రపు లీజు ధరకు కేటాయించనున్నారు. ఈ నిర్ణయంతో రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వస్తాయని ప్రభుత్వం ఆశిస్తోంది. .. ప్రభుత్వం తెచ్చిన 'టెక్‌హబ్ పాలసీ 4.0' ప్రకారం, విశాఖపట్నం, అమరావతి, తిరుపతి నగరాల్లో భూములు కేటాయించనున్నారు. ఫార్చ్యూన్-500, ఫోర్బ్స్ గ్లోబల్ జాబితాలో ఉన్న పెద్ద ఐటీ సంస్థలు మాత్రమే ఈ పథకానికి అర్హులుగా పేర్కొనడంతో బడా కంపెనీలను ఆకట్టుకునే ప్రయత్నమని చెప్పక తప్పదు. కంపెనీలు మూడేళ్లలో కనీసం మూడు ఉద్యోగాలు సృష్టించాలన్నది ప్రభుత్వం విధించిన ప్రధాన షరతు. బెంగళూరు, హైదరాబాద్ వంటి ఐటీ నగరాలతో పోటీపడి, రాష్ట్రాన్ని ఒక ప్రధాన టెక్ హబ్‌గా మార్చాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఇప్పటికే టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలకు భూములు కేటాయించారు. మరికొన్ని ప్రముఖ కంపెనీలు కూడా క్యూ కట్టే అవకాశముందన్న అంచనాలు వినపడుతున్నాయి. కేబినెట్ ఆమోదం పారిశ్రామికవేత్తలను ఆకర్షించడమే కాకుండా... ఈ పథకం చూడటానికి పారిశ్రామికవేత్తలకు ఆకర్షణ కోసమే కాకుండా ఉపాధి అవకాశాలు పెరిగి నిరుద్యోగ శాతం తగ్గించేందుకు ఉపయోగపడుతుందని భావించి కొత్త పాలసీని ప్రకటించారు. భూములు కారు చౌకగా ఇస్తున్నందున భూముల కోసమని కాకుండా, తమ కంపెనీ విస్తరణ కోసమయినా రాష్ట్రానికి వస్తారని కూటమి ప్రభుత్వం ఆశగా ఉంది. 2014లో చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత వెనకబడిన ప్రాంతమైన అనంతపురం జిల్లాలో కియా పరిశ్రమను తేవడంతో ఆయన పేరు రాష్ట్ర వ్యాప్తంగా మారుమోగింది. మొన్నటి ఎన్నికల సమయంలో అది కూడా ఆయన గెలుపునకు తోడ్పడింది. ఇప్పుడు అదే విధంగా తక్కువ ధరకు భూములిచ్చైనా భారీ పరిశ్రమలను తెచ్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుంది. చంద్రబాబు సర్కార్ చేస్తున్న ఈ ప్రయత్నం ఫలిస్తే మరొకసారి విజయానికి దగ్గరగా వెళతామన్న నమ్మకంతో పార్టీ నేతలున్నారు.

# పుష్ప తరహాలో గంజాయి స్మగ్లింగ్




### - అనుష్క నటించి మెప్పించిన ఘాటి

సున్నితమైన కథలతో సినీప్రియుల్ని అలరించే దర్శకుడు క్రిష్ జాగర్లమూడి. అనుష్కను యాక్షన్ కోణంలో చూపిస్తూ 'ఘాటి' సినిమాని తీసుకొచ్చారు. ఆంధ్రా-ఒడిశా సరిహద్దుల్లోని తూర్పు కనుమల్లో జరిగే కథ ఇది. అక్కడి ఎత్తయిన పర్వతాల మధ్య ఓ కొండ నీడ మరో కొండపై పడే చోట నాలుగు రకాల గంజాయిలు పెరుగుతాయి. వాటిలో అత్యంత నాణ్యమైనది, ఖరీదైనది శీలావతి రకం. ఆ కనుమల్లో పండే ఈ గంజాయి పంటపై పూర్తి ఆధిపత్యం కాష్టాల నాయుడు (రవీంద్ర విజయ్), కుందుల నాయుడు (చైతన్య రావు) సోదరులదే. కనుమల్లో పండే గంజాయి పంటను ఘాటీ తెగ కూలీలు పోలీసుల కంట పడకుండా అక్రమంగా నాయుడు సోదరుల అడ్డాకు చేరవేస్తే.. దాన్ని వాళ్లు తమ బాస్ మహావీర్ (జిషు సేన్ గుప్తా)కు పంపుతారు. అతని కార్టెల్ దాన్ని దేశ విదేశాలకు అక్రమ మార్గాల్లో ఎగుమతి చేసి సొమ్ము చేసుకోవడం పరిపాటి. అయితే ప్రాణాలకు తెగించి గంజాయిని అక్రమ రవాణా చేసే ఘాటీలకు కష్టానికి తగ్గ ఫలితం, గౌరవం దక్కకపోవడంతో ఆ తెగకు చెందిన దేశీరాజు (విక్రమ్ ప్రభు) ఓ ఆలోచన చేస్తాడు. తన మరదలు శీలావతి (అను)తో పాటు- తోటి ఘాటీలతో కలిసి ఓ కొత్త దందాకు తెర లేపుతాడు. గంజాయిని ద్రవరూపంలోకి మార్చి దేశ విదేశాలకు ఎగుమతి చేయడం మొదలు పెడతారు. అయితే ఈ విషయం నాయుడు సోదరులకు తెలియడంతో ఘాటీలను అంతమొందించేందుకు సిద్ధమవుతారు. ఈ క్రమంలో శీలావతికి జరిగిన అన్యాయమేంటి? నాయుడు సోదరులతో ఆమె ఎలాంటి యుద్ధం చేసిందన్నదే సినిమా కథ. ఇది గంజాయి అక్రమ రవాణా నేపథ్యంలో సాగే కథగా కనిపించినప్పటికీ.. ప్రధానంగా ఇదొక ప్రతీకార కథ. . నిజానికి ఈ కథ.. దీంట్లోని స్మగ్లింగ్ నేపథ్యాన్ని చూస్తే 'పుష్ప' ఛాయల్లో నుంచి వచ్చిన సినిమాలాగే అనిపిస్తుంది. అయితే అందులో హీరో ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తూ తన సామ్రాజ్యాన్ని అంతకంతకూ విస్తరించుకుంటూ వెళ్లే ప్రయత్నం చేయగా.. ఇందులో కథానాయిక గంజాయి స్మగ్లింగ్ వల్ల జరుగుతున్న అనర్థాల్ని, దారుణాల్ని చూసి ఆ స్మగ్లింగ్‌నే ఆపి తమ తెగతో పాటు ఎంతో మంది ప్రజల్ని కాపాడేందుకు నడుం బిగిస్తుంది.తూర్పు కనుమలు.. అక్కడి కొండల మధ్య సాగే గంజాయి అక్రమ సాగు.. దాన్ని దందాగా చేసుకుని బతికే నాయుడు సోదరులు.. అతనిపైనున్న కార్పొరేట్ ముఠాను చూపిస్తూ కథను ప్రారంభించిన తీరు ఆసక్తిరేకెత్తిస్తుంది. ఆ తర్వాత ఘాటి తెగను తెరపైకి తెచ్చి వాళ్ల నేపథ్యాన్ని.. గంజాయి స్మగ్లింగ్‌లో వాళ్ల శక్తి సామర్థ్యాల్ని పరిచయం చేశారు. ప్రథమార్ధమంతా ఓ సామాన్య మహిళగా కనిపించిన కథానాయిక పాత్ర.. ద్వితీయార్ధంలో ఆరంభం నుంచే అమ్మోరులా విజృంభించడం ప్రేక్షకుల్లో ఓ జోష్‌ను నింపుతుంది. ఈ క్రమంలో గుహలో నాయుడు ముఠాతో జరిగే యాక్షన్ సీక్వెన్స్, బస్సులో పోలీసు తల తెగ నరికే ఎపిసోడ్ రోమాంచితంగా ఉంటాయి. శీలావతిగా పూర్తి రా అండ్ రస్టిక్ లుక్‌లో అనుష్క ఆకట్టుకుంది. ఆమె ఇంత వరకూ ఈ తరహా పాత్రలో కనిపించలేదు. యాక్షన్ సన్నివేశాల్లోనూ అదరగొట్టింది. విద్యాసాగర్ పాటలు, నేపథ్య సంగీతం సినిమాకి బలాన్నిచ్చాయి. తూర్పు కనుమల అందాల్ని మనోజ్ తన కెమెరాతో చక్కగా ఒడిసిపట్టారు.

# డిసెంబర్‌లో విడుదలకు సిద్ధంగా అఖండ-2

నందమూరి బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పాన్ ఇండియా మూవీ 'అఖండ 2' విడుదలపై అభిమానుల్లో భారీ ఉత్కంఠ నెలకొంది. బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయిలో విజయం సాధించిన 'అఖండ' కు సీక్వెల్‌గా వస్తున్న ఈ సినిమా, తొలుత సెప్టెంబరు 25న రిలీజ్ అవుతుందన్న ప్రకటన వచ్చినా, తర్వాత రిలీజ్ వాయిదా పడింది.తాజాగా ఓ పబ్లిక్ ఈవెంట్‌లో పాల్గొన్న బాలకృష్ణ, 'అఖండ 2' రిలీజ్‌పై స్పందించారు. ఈ ఏడాది డిసెంబరు మొదటి వారంలో సినిమా థియేటర్లలోకి వస్తుందని తెలిపారు. అయితే ఖచ్చితమైన విడుదల తేదీని మాత్రం వెల్లడించలేదు. ఫ్యాన్స్ అంచనాల ప్రకారం, డిసెంబరు 5 శుక్రవారం కావడంతో అదే రోజు రిలీజ్ అయ్యే అవకాశముంది. కానీ సినిమా మేకర్స్ నుంచి దీనిపై అధికారిక ప్రకటన ఇంకా రావాల్సి ఉంది. ఇప్పటికే బాలకృష్ణ తన డబ్బింగ్ పార్ట్ పూర్తి చేశారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఫుల్ స్పీడ్‌లో సాగుతున్నాయి. ముఖ్యంగా వీఎఫ్ఎక్స్ వర్క్ ఎక్కువగా ఉండటంతో, సినిమాకు కావాల్సిన మాస్ విజువల్ ఎఫెక్ట్ డెలివర్ చేయాలంటే మరికొంత సమయం అవసరం కావడంతోనే రిలీజ్ వాయిదా వేశామని చిత్ర బృందం తెలిపింది. ఈ సినిమాలో బాలయ్య సరసన సంయుక్తా మీనన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. విలన్ పాత్రలో ఆది పినిశెట్టి కనిపించ నున్నారు. మాస్, ఆధ్యాత్మికత, సామాజిక అంశాలు, యువతకి సందేశం ఇలా విభిన్న అంశాలను మిళితం చేస్తూ బోయపాటి శ్రీను ఈ సినిమాను భారీ స్థాయిలో రూపొందిస్తున్నట్లు సమాచారం. తమన్ సంగీతం, పవర్‌ఫుల్ డైలాగ్స్, భారీ యాక్షన్ సన్నివేశాలు అభిమానులకు మాస్ ఫెస్టివల్‌ను తలపించేలా ఉంటాయని టాక్. రిలీజ్‌కు ముందే ఈ సినిమా డిజిటల్ హక్కులు భారీ ధరకు అమ్ముడయ్యాయని సమాచారం. ఫిలింనగర్ వర్గాల సమాచారం ప్రకారం, ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్ 'జియో హాట్‌స్టార్', రూ.85 కోట్లు-




చెల్లించి డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులు సొంతం చేసుకుంది. సింహ, లెజెండ్, అఖండ వంటి హిట్ చిత్రాల తర్వాత బాలయ్య - బోయపాటి కాంబినేషన్‌పై ప్రేక్షకుల్లో విశ్వాసం మరో లెవెల్‌కి చేరింది. ఇప్పుడు అదే జోడీ నుంచి వస్తున్న 'అఖండ 2' మరింత భారీ అంచనాలను క్రియేట్ చేస్తోంది.

## అన్నదాత పోరు పోస్టర్లు ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే అన్నా బత్తుని శివకుమార్



**తెనాలి సెప్టెంబర్07(లక్ష్యం న్యూస్)**
స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఈనెల తొమ్మిదో తేదీన రెవెన్యూ డివిజన్ పరిధిలో జరిగే అన్నదాత పోరు పోస్టర్లు ఆదివారం మాజీ శాసనసభ్యులు శివ కుమార్ ఆవిష్కరించారు.ఈసందర్భంగా అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ ఈనెల 9న జరిగే అన్నదాత పోరును ప్రతి ఒక్క రైతు విజయవంతం చేయాలని, ఎరువులు కొరకు రైతులు పడుతున్నటువంటి బాధలను ఎండగట్టాలని ప్రస్తుత కూటమి ప్రభుత్వం చేసినటువంటి రైతు వ్యతిరేక పాలనను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా జరిగేటటువంటి ఈ అన్నదాత పోరు లో పాల్గొని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని, సెప్టెంబర్ 9వ తేదీ ఉదయం 9 గంటలకు స్థానిక దేవి చౌక్ లోని ఏవన్ ఫంక్షన్ హాల్ నుండి శాంతియుత ర్యాలీగా బయలుదేరి ఆర్డిఓకు వినతి పత్రం సమర్పించే కార్యక్రమం ఉంటుందని, ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దేశ శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు చెన్నుబోయిన శ్రీనివాసరావు, కొల్లిపర పార్టీ అధ్యక్షులు కల్ల వెంకటప్ప రెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు ఆళ్ల ఉత్తేజిరెడ్డి, షేక్ గోల్డ్ రెహిమ, గుంటూరు కోటేశ్వరరావు, తాడి బోయిన రమేష్, కటారి హరీష్, కొడాలి క్రాంతి, మల్లె బోయిన రాము, పెద్ద లంక వెంకటేశ్వరరావు, అమర్తలూరు సీమోను, షేక్ దుబాయ్ బాబు, దూర రత్న బాబు, కుదరవల్లి శంకర్రావు, ఎంపీపీ ధర్మరాజుల చెన్నకేశవులు, కౌన్సిలర్లు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో

# ఉచిత కంటి వైద్య శిబిరం.




**అనకాపల్లి, లక్ష్యం ప్రతినిధి సెప్టెంబర్ 7 ::**
అనకాపల్లి జిల్లా , అచ్యుతా పురం మండలం, పైలవాని పురం గ్రామం లో ఎంపీపీ స్కూల్ వద్ద తేది: 07/09/2025 అనగా ఆదివార%శీ% ఉచిత కంటి వైద్య శిబిరం అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వారిచే నిర్వహించడమైనది. ఈ కంటి వైద్య శిబిరాన్ని ట్రస్ట్ సభ్యులు, గ్రామ సర్పంచ్ రాజాన విజయ కుమార్ ప్రారంభించారు. అలాగే ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ గొ%శీ%ప వెంకట రావు, వైస్ చైర్మన్ సింగంపల్లి అర్జున, ట్రస్ట్ సభ్యులు లాలం శ్రీనివాస్ (వాసు) , వార్డ్ మెంబెర్ ఆడిగర్ల దేముడు , వార్డ్ మెంబర్ కాళ్ళ రాజు బాబు, వార్డ్ మెంబర్ లాలం జగదీష్ మరియు తెలుగు దేశం సీనియర్ నాయకులు మొ,,వారు పాల్గొన్నారు.ఈ ఉచిత కంటి వైద్య శిబిర%శీ% లో 90 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు %a% ఐ డ్రాప్స్ అందించడమైనది. అలాగే 22 మంది రోగులను కంటి ఆపరేషన్స్ కు ఎంపిక చేసి శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి బస్ లో ఆపరేషన్ నిమిత్తం తీసుకు వెళ్లడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, పేదలకు వైద్య సేవలు అందిస్తున్న అమ్మ చారిటబుల్ ట్రస్ట్ బృందాన్ని గ్రామ సర్పంచ్ , స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ వైద్య శిబిరం లో శంకర్ ఫౌండేషన్ వైద్య నిపుణలు డా. ఎస్.అరుణ , కాంప్ మేనేజర్ అరుణ్ కుమార్, నర్సింగ్ స్టాఫ్ గణపతి , ఇతర వైద్య సిబ్బంది యూత్ మొ..వారు పాల్గొన్నారు.

## విశాఖ రైల్వే స్టేషన్

# మరో అరుదైన ఘనత

**-'గ్రీన్ రైల్వే స్టేషన్' ప్లాటినం సర్టిఫికేట్ విశాఖ రైల్వే స్టేషన్‌కు లభించిడం పట్ల హర్షం వ్యక్తం చేసిన రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, అనకాపల్లి పార్లమెంటు సభ్యులు డాక్టర్ సీ.ఎం. రమేష్**




**విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి సెప్టెంబర్ 07::**
పర్యావరణ పరిరక్షణలో విశాఖ రైల్వే స్టేషన్ మరో అరుదైన విజయాన్ని సాధించింది. గ్లోబల్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ ప్రకటించిన 'గ్రీన్ రైల్వే స్టేషన్' ప్లాటినం సర్టిఫికేట్ను అందుకోవడం విశాఖ రైల్వే స్టేషన్‌కు ఒక గొప్ప గౌరవం అని రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీఎం రమేష్ తెలిపారు.రైల్వే పరిధిలో పర్యావరణ హిత చర్యలు, శుభ్రత, ఆధునిక పారిశుధ్య విధానాలు, నీటి సంరక్షణ, విద్యుత్ ఆదా, హానికరమైన ఆయిల్ వినియోగం తగ్గించడం వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించి ఈ ప్రతిష్టాత్మక గుర్తింపుని అందజేస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు.దేశవ్యాప్తంగా రైల్వే స్టేషన్లకు ఇది ఆదర్శంగా నిలిచే ఘనత. పర్యావరణ పరిరక్షణలో అంకితభావంతో కృషి చేసిన రైల్వే అధికారులు, సిబ్బందికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.ముఖ్యంగా ఎన్విరాన్మెంట్, హౌస్‌కీపింగ్ విభాగాల పనితీరు అద్భుతం అని కొనియాడారు.ఈ విజయం వారందరి సమిష్టి కృషికి నిదర్శనం అని పేర్కొన్నారు.రైల్వే మంత్రిత్వశాఖ దిశానిర్దేశం, కొత్త సాంకేతికతల వినియోగం, ప్రయాణికులకు అందిస్తున్న ఆధునిక సౌకర్యాల వల్ల విశాఖ రైల్వే స్టేషన్ ఈ అరుదైన ఘనతను అందుకుంది అన్నారు.విశాఖ రైల్వే స్టేషన్ పర్యావరణ పరిరక్షణలో, ప్రజా సేవలో మరింత ముందుకు సాగి రైల్వే అభివృద్ధికి దోహదం చేయాలి అని భవిష్యత్తులో కూడా విశాఖ రైల్వే స్టేషన్ మరిన్ని ప్రతిష్టాత్మక విజయాలను సాధించాలని ఆకాంక్షించారు.

## శ్రీశ్రీశ్రీ సత్యనారాయణ స్వామి వారి పూజా కార్యక్రమంలో పాల్గొన్న :

### ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పద్మజ దంపతులు





**విశాఖపట్నం లక్ష్యం ప్రతినిధి సెప్టెంబర్ 7 ::**
దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ పద్మజా దంపతులు ఇసుక కొండపై వెలసిన శ్రీ శ్రీ సత్యనారాయణ స్వామి వారిని దర్శించుకున్నారు. పౌర్ణమి పర్వదినం పురస్కరించుకుని స్వామివారి గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదములు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ శ్రీ మాసిపోగు మేరిజాన్స్ అభ్యర్థన మేరకు ఆలయ పరిసరాలలో ఎమ్మెల్యే పర్యటించారు. స్థానిక ప్రజలను స్వయంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆలయ చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజలను స్వయంగా కలిసి త్వరలో ఫలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన,బిజెపి నాయకులు , ఆలయ ఈవో పాల్గొన్నారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఇంటి వద్ద చికిత్స పొందుతున్న టిడిపి సీనియర్ నేత శ్రీ శివయ్య గారిని వారి స్వగ్రాహానికి వెళ్లి పరామర్శించారు. వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఈ సందర్భంగా తెలిపారు..

# నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

## – మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి

## –జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



**విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి సెప్టెంబర్ 07:-**
సోమవారం అనగా 08వ తేదీన విశాఖపట్నం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం – పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం వరకు కార్యక్రమం జరుగుతుందని, అన్ని శాఖల జిల్లా అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని చెప్పారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవచ్చన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో అందజేస్తున్నామని, ఎండార్స్మెంట్ ను రిజిస్టర్ పోస్ట్ ద్వారా సంబంధిత చిరునామాకు పంపిస్తున్నామని చెప్పారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రకటనలో కోరారు.

**కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి**

అర్జిదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ సూచించారు. అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చన్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి %వీవవనిశీయిఎ.ఖజా.స్త్రశీజ.ఱఅ% (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ను సంప్రదించవచ్చని సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# మెఘాద్రిగేడ్డ రిజర్వాయర్లో ఈతకు దిగి ఇద్దరు యువకులు మృతి



**పెందుర్తి, వేపగుంట**

**లక్ష్యం ప్రతినిధి సెప్టెంబర్ 07::**
పెందుర్తి నియోజవర్గం లో మెఘాద్రిగేడ్డ రిజర్వాయర్లో ఈతకు దిగి గల్లంతైన ఇద్దరు యువకులు సమాచారం తెలుసుకున్న పెందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్ తక్షణమే స్పందించి గజ ఈతగాల ద్వారా కలిపి చెరువులు చేపట్టి ఇద్దరు మృతదేహాలను బయటకు తీశారు. ఇద్దరి యువకుల్లో ఒకరిది చిన్నముసిడివాడ ఆక్సిజన్ కాలనీకి చెందిన ఎడాడ లక్ష్మణ్ కుమార్, మరొకరిది పెందుర్తి జే ఎన్ ఎన్ ఆర్ యు యం కాలనీకి చెందిన బల్లంకి శేఖర్ ఇద్దరు వయసు 18 సంవత్సరాలు కేసు నమోదు చేసి మృతదేహాల్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ కి తరలించారు పెందుర్తి పోలీసులు.

# గోపాలపట్నం పోలీస్ స్టేషన్లో లో రౌడీ షీట్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన సిఐ:: ఎల్. సన్యాసి నాయుడు




**గోపాలపట్నం లక్ష్యం ప్రతినిధి సెప్టెంబర్ 7 ::**
గోపాలపట్నం పోలీస్ స్టేషన్ లో ఉన్న రౌడీషీటర్ లందరికీ గోపాలపట్నం సిఐ ఎల్. సన్యాసి నాయుడు రౌడీషీటర్లు ఎవరు గొడవల్లో తల దూర్చవద్దని, తాగి న్యూస్ చేయవద్దని, అసాంఘిక కార్యక్రమాలలో పాల్గొనవద్దని, ఒకవేళ ఎవరైనా అటువంటి చర్యల్లో పాల్గొని ప్రజాశాంతికి భంగం కలిగించినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కౌన్సిలింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రామారావు, అప్పలనాయుడు పాల్గొన్నారు

# ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకొని ప్రజలు ఆరోగ్యంగా ఉండాలి. ఎస్ ఐ టి శివరామకృష్ణ








**యడ్లపాడు సెప్టెంబర్ 7 (లక్ష్యం న్యూస్):**
గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శ్రీ దత్త సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ నరసరావుపేట వారి సౌజన్యంతో తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరాన్ని ఎస్ఐ టి శివరామకృష్ణ ప్రారంభించి మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందిస్తూ ప్రజలందరూ ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకొని ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. ఈ వైద్య శిబిరంలో 110 మంది పాల్గొనగా రక్త పరీక్షలు, ఈసీజీ పరీక్షలు నిర్వహించి కొందరికి బిపి షుగర్ కు సంబంధించి ఉచిత మందులు పంపిణీ చేశారు. 15 మందికి ఈకో టెస్టు కోసం సిఫార్సు చేసి హాస్పటల్ కు తీసుకుని వెళ్లి పరీక్షలు నిర్వహిస్తామని సీనియర్ గుండె వైద్య నిపుణులు డాక్టర్ గార్లపాటి శ్రీకాంత్ అన్నారు. ఈ వైద్య శిబిరంలో సీనియర్ గుండె వైద్య నిపుణులు డాక్టర్ గార్లపాటి శ్రీకాంత్, గుండె,షుగర్ వైద్య నిపుణులు డాక్టర్ గార్లపాటి జ్ఞానేశ్వరి, కిడ్నీ మూత్ర వ్యాధుల సంబంధిత వైద్యులు డాక్టర్ అన్న మణికంఠ సురేష్, గుండె శాస్త్ర చికిత్స వైద్యులు డాక్టర్ ఎస్ యోగి, ఊపిరితిత్తుల ప్రత్యేక వైద్యులు డాక్టర్ పి మహేశ్వర రావు, జనరల్ మెడిసిన్ వైద్యులు గనిపల్లి సుధా స్రవంతి, అత్యవసర వైద్య నిపుణులు డాక్టర్ డి రవితేజ తదితరులు పాల్గొని రోగులను పరీక్షించి ఆరోగ్యం పట్ల సూచనలు సలహాలు ఇచ్చి తగు జాగ్రత్తలు చెప్పి ఉచితము మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోపూరి రామారావు, పోపూరి రాఘవయ్య, పోపూరి రత్తయ్య, నూతలపాటి సుబ్బరామ్మూర్తి, పోపూరి నాగేశ్వరరావు, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. శ్రీ దత్త సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సిబ్బంది సహాయ సహకారాలు అందజేశారు.

# ఎర్రకోటలో దొంగలు
# కోటి రూపాయల కలశ తస్కరణ

**(న్యూఢిల్లీ నుంచి):**
దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోటలో దొంగలు పడ్డారు. ఏకంగా కోటి రూపాయలు విలువ చేసే కలశాన్ని ఎత్తుకుపోయారు.! ఈ ఘటన ఈ నెల 2వ తేదీన జరిగిందని పోలీసులు తెలిపారు. ఎర్రకోట పార్కులో నిర్వహించిన జైన మతపరమైన ఆచారం నుండి ఒక అమూల్యమైన కలశం మాయమైంది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కూడా ఈ మత ఆచారానికి వచ్చిన సమయంలో ఈ విషయం వెలుగుచూసింది. ఆయనను స్వాగతిస్తున్న సమయంలో కలశం కనబడలేదు. వ్యాపారవేత్త సుధీర్ జైన్ ప్రతిరోజూ పూజ కోసం ఆ కలశాన్ని తీసుకువచ్చేవారని పోలీసులు తెలిపారు. ఢిల్లీ పోలీసుల కథనం మేరకు కలశాన్ని దొంగిలించిన నిందితుడి కదలికలు సీసీటీవీ ఫుటేజీలో రికార్డయ్యాయి. పోలీసులు నిందితుడిని కూడా గుర్తించారు. త్వరలోనే అరెస్టు చేసి సొత్తు స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. ఎర్రకోట సముదాయంలోని జైన సమాజం ఆధ్వర్యంలో కలశ పూజ ఆచారం ఆగస్టు 15 నుండి సెప్టెంబర్ 9 వరకు కొనసాగుతుంది. ఇదే అదునుగా భావించిన దొంగలు కోట్ల రూపాయల విలువైన కలశాన్ని దొంగిలించారు. ఇందుకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. నిందితులను పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలతో ప్రయత్నాలు ప్రారంభించారు. దొంగిలించిన కలశం చాలా విలువై నదని, దాని విలువ దాదాపు కోటి రూపాయలు ఉంటుందని పోలీసులు చెబుతున్నారు. మొత్తం కలశం బంగారం, వజ్రాలతో పొదిగి ఉందని, ఇది 760 గ్రాముల బంగారంతో తయారు చేసిందని చెబుతున్నారు. కలశంపై 150 గ్రాముల వజ్రాలు, మాణిక్యాలు, పచ్చలు పొదిగి ఉన్నాయని సమాచారం. ఇంత విలువైన కలశం దొంగతనం కలకలం సృష్టించింది. దీనికి ముందు కూడా ఎర్రకోట వద్ద భద్రతా లోపం బయట పడింది. ఆగస్టు 2న, ఎర్రకోట భద్రత కోసం మోహరించిన పోలీసులు బాంబును గుర్తించలేకపోయినప్పుడు ఒక కేసు వెలుగులోకి వచ్చింది. ఢిల్లీ పోలీసుల కథనం ప్రకారం ఆగస్టు 2న స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల రిహార్సలో భాగంగా మాక్ డ్రిల్ కోసం స్పెషల్ సెల్ బృందం సాధారణ దుస్తుల్లో వచ్చింది. వారు తమతో పాటు నకిలీ బాంబును తీసుకుని ఎర్రకోటలోకి ప్రవేశించారు. కానీ ఎర్రకోట భద్రత కోసం మోహరించిన పోలీసులు ఆ బాంబును గుర్తించలేకపోయారు. అప్పుడు నిర్లక్ష్యం కారణంగా పోలీసులను కూడా సస్పెండ్ చేశారు. ఇప్పుడు దొంగతనం సంఘటన వెలుగులోకి వచ్చింది.

# ఏఐతో మీ వ్యాపారాభివృద్ధి మీ చేతుల్లోనే..




**– గ్లోబల్ మార్కెట్లో స్వయం సహాయక మహిళల ఉత్పత్తులకు గిరాకీ**
**– ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలి**
**– ఒక కుటుంబం–ఒక పారిశ్రామికవేత్త స్ఫూర్తితో అడుగులు ముందుకు**
**– ఏఐ ఫర్ ష్యూర్ శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**విజయవాడ (లక్ష్యం న్యూస్):**
ప్రతి కుటుంబంలో ఒక మహిళను పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దాలన్న గౌరవ ముఖ్యమంత్రి ఆలోచనలను ఆచరణలోకి తీసుకొచ్చేందుకు ఏఐ ఫర్ ష్యూర్ (AI - 4 SURE) కార్యక్రమానికి శ్రీకారంచుట్టామని, స్వయం సహాయక సంఘాల మహిళలు తమ ఉత్పత్తులను ఆధునిక సాంకేతికతతో గ్లోబల్ మార్కెట్లో అమ్మకాలు నిర్వహించుకొని.. ఆర్థిక ప్రగతి సాధించేందుకు అడుగులు ముందుకు వేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని రైతు శిక్షణ కేంద్రంలో డీఆర్‌డీఏ, మెప్మా, యూసీడీ సంయుక్త ఆధ్వర్యంలో ఒక కుటుంబం – ఒక పారిశ్రామికవేత్త – ఏఐ ఫర్ ష్యూర్ కార్యక్రమాన్ని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా జిల్లాలో ఒక కుటుంబం – ఒక పారిశ్రామికవేత్త విధానాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని, ఇప్పటికే ఓ మంచి ఆలోచనను వ్యాపారంగా ఎలా మలచుకోవాలి, అవసరమైన ఆర్థిక వనరులను ఎలా సమకూర్చుకోవాలి? తదితర అంశాలపై మహిళా పారిశ్రామికవేత్తలతో బ్రాండింగ్, మార్కెటింగ్‌పై శిక్షణ ఇచ్చామని.. ఫలితంగా దాదాపు 700 మంది స్వయం సహాయక సంఘాల మహిళలు కొత్త వ్యాపారాలు ప్రారంభించి, లఖ్‌పతి దీదీలుగా ముందడుగు వేయడం జరుగుతోందన్నారు. ఇప్పుడు స్వయం సహాయక సంఘాల మహిళలు తమ ఉత్పత్తులను గ్లోబల్ మార్కెట్‌కు చేరువచేసుకునేందుకు ఆధునిక సాంకేతికతను ఎలా ఉపయోగించుకోవాలనే దానిపై ఏఐ నిపుణులతో 160 మంది స్వయం సహాయక సంఘాల మహిళా వ్యాపారవేత్తలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వివరించారు. చాట్‌జీపీటీ వంటి వాటి సహాయంతో బ్రోచర్లు, ఫ్లయర్లు, బ్యానర్లు వంటి వాటిని తయారు చేసుకోవడం, రీల్స్, షార్ట్స్‌ను రూపొందించి వాటిని వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టా తదితర సోషల్ మీడియా వేదికల్లో పోస్ట్ చేయడం తదితర అంశాలపై శిక్షణ ఇచ్చినట్లు వివరించారు. డిజిటల్ మార్కెటింగ్, ఈ– కామర్స్ అవకాశాలను అందిపుచ్చుకునేలా చేయిపట్టి నడిపించడం జరుగుతోందన్నారు. పేపరుతో రూపొందించిన పర్యావరణహిత అందమైన బొమ్మలు, అలంకరణ ఉత్పత్తులు, వస్తువులు, హెర్బల్ ఉత్పత్తులు, మిల్లెట్స్ – తాటిబెల్లంతో తయారుచేసిన ఆరోగ్యకర ఆహార ఉత్పత్తులు, స్పోర్ట్స్ వేర్, సంప్రదాయ, ఫ్యాషన్ వస్త్రాల డిజైన్లు, లెదర్ వస్తువులు వంటివి మన మహిళా శక్తి సృజనాత్మకతకు ప్రతిరూపాలని.. వీటిని గ్లోబల్ మార్కెట్‌కు చేరువ చేయడం ద్వారా ఆర్థిక సాధికారత.. ఆపై జీవన ప్రమాణాలు, తలసరి ఆదాయం వృద్ధి సాధ్యమవుతుందన్నారు. స్వర్ణాంధ్ర ఏ 2047 లక్ష్యాల సాధనకు ఇది తొలి అడుగు అని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు.

**నిట్ – వరంగల్ ప్రొఫెసర్ డా. స్ఫూర్తి మాట్లాడుతూ** జిల్లా కలెక్టర్ వారి విజ్ఞప్తి మేరకు ఓ మంచి కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా ఆనందంగా ఉందని.. రెండు సెషన్లలో ఆరుగంటల పాటు స్వయం సహాయక సంఘాల మహిళా వ్యాపారవేత్తలకు ఏఐతో పాటు డిజిటల్ మార్కెటింగ్ వేదికలపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, యూసీడీ పీవో పి.వెంకట నారాయణ, గ్రామీణ జిల్లా సమాఖ్య ప్రెసిడెంట్ కె.కల్పన, అర్బన్ జిల్లా సమాఖ్య ప్రెసిడెంట్ కె.మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

# ఫుల్ జోష్‌లో మన శంకర వరప్రసాద్ గారు

## – తాజా షూటింగ్ షెడ్యూల్ విడుదల



అనిల్ రావిపూడి దర్శకత్వంలో అగ్రకథానాయకుడు చిరంజీవి నటిస్తోన్న చిత్రం 'మన శంకర వరప్రసాద్‌గారు'. చిరుతో పాటు ఈ సినిమా టీమ్ మొత్తం ఫుల్ జోష్‌తో ఉంది. తాజా అప్‌డేట్‌ను చిత్రబృందం షేర్ చేసింది. కొత్త షెడ్యూల్‌కు సంబంధించిన వివరాలను పంచుకుంది. ఇప్పటికే ఈ సినిమా కేరళలో కొన్ని షెడ్యూల్స్ పూర్తి చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా మరో షెడ్యూల్‌ను ప్రారంభించారు. నేటి నుంచి సెప్టెంబర్ 19 దాకా చిత్రీకరణ జరగనుంది. ఇందులో రెండు పాటలు చిత్రీకరించనున్నట్లు– టీమ్ తెలిపింది. ఇవి కొత్త రికార్డులను సృష్టించడం ఖాయమని పేర్కొంది. సంక్రాంతికి ఈ సినిమాతో ప్రేక్షకులకు విజువల్ ట్రీట్ ఇవ్వనున్నట్లు టీమ్ తెలిపింది. వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించనున్న ఈ మూవీని సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్నారు. తాజాగా సాహు గారపాటి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ అక్టోబర్ 5 నుంచి నిర్వహించనున్న మరో షెడ్యూల్‌లో వెంకటేశ్ భాగం కానున్నట్లు తెలిపారు ఇక వచ్చే ఏడాది చిరంజీవి వరుసగా రెండు సినిమాలతో అలరించనున్నారు. ఏడాది ప్రారంభంలో సంక్రాంతికి 'మన శంకర వరప్రసాద్ గారు'తో సందడి చేసేందుకు సిద్ధమవుతుండగా.. వేసవిలో 'విశ్వంభర'తో పలకరించనున్నారు. వశిష్ఠ దర్శకత్వంలో సోషియో ఫాంటసీ ఫిల్మ్‌గా 'విశ్వంభర' ముస్తాబవుతోంది. ఇందులో వీఎఫ్ఎక్స్‌కు అధిక ప్రాధ్యానత ఉండగా.. 'మన శంకర వరప్రసాద్ గారు'లో 5 శాతం మాత్రమే వీఎఫ్ఎక్స్ ఉపయోగించారు.

# కైలాసగిరిలో పొడవైన గాజు వంతెన...

**విశాఖపట్టణం,(లక్ష్యం న్యూస్):**
ఏపీలో పర్యాటక రంగం అభివృద్ధికి అనేక ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ క్రమంలోనే దేశంలోనే అతి పొడవైన గాజు వంతెన ఏపీలో ఏర్పాటువుతోంది. విశాఖపట్నం సిగలో మరో మణిహారంలా కైలాసగిరి వద్ద గ్లాస్ స్కైవాక్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసుకుంది. త్వరలోనే ఈ గాజు వంతెన పర్యాటకులకు అందుబాటులోకి రానుంది. 50 మీటర్ల పొడవుతో ఉండే ఈ వంతెనపై తిరుగుతూ ప్రకృతి ప్రేమికులు సాగర తీరం అందాలను వీక్షించవచ్చు.పర్యాటక రంగం అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. హోమ్‌స్టేలు, ఎయిర్‌డ్రోమ్స్ వంటి వినూత్న ఆలోచనలు చేస్తోంది. మరీ ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వరంగా ఉన్న సముద్ర తీరాన్ని పర్యాటక రంగం అభివృద్ధికి ఉపయోగించుకునేందుకు ఏపీ ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. తీర ప్రాంతాలను టూరిస్ట్ స్పాట్‌లుగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఉంది. ఈ నేపథ్యంలోనే సముద్ర తీర ప్రాంతం వెంబడి పర్యాటక పరంగా అనే అభివృద్ధి పనులు చేపడుతున్నారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బెస్ట్ టూరిస్ట్ స్పాట్ ఏంటంటే ఠక్కున చెప్పేమాట .. విశాఖపట్నం. అలల జోరు.. సాగర హోరుతో సాగర తీరం విశాఖ పర్యాటకులను కట్టిపడేస్తూ ఉంటుంది. అలాంటి విశాఖపట్నం సిగలో త్వరలోనే మరో మణిహారం చేరనుందిభారతదేశంలోనే అత్యంత పొడవైన గాజు వంతెన విశాఖపట్నంలో నిర్మిస్తున్నారు. దీని నిర్మాణం కూడా పూర్తైంది. రెండు నుంచి మూడు వారాల్లో ఈ గ్లాస్ బ్రిడ్జిని ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి. విశాఖలో పర్యాటకాన్ని ప్రోత్సహించడంలో భాగంగా.. దేశంలోనే అతి పొడవైన కాంటిలివర్ గ్లాస్ స్కైవాక్ వంతెనను కైలాసగిరి వద్ద

